# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 2-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 26 పేజీలు:6 వెల: రూ.1/-


## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్, సెప్టెంబర్ 1: ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించింది. మొత్తం 50 మంది ఉపాధ్యాయులకు అవార్డులు ప్రకటించగా, ఇందులో 10 మంది హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపళ్లు, 19 మంది ఎస్ఏ, పీఈటీలు, 10 మంది ఎస్జీటీ, టీజీటీలు, లెక్చరర్ల విభాగంలో ఒకరికి అవార్డులు రాగా, మరో పది మందికి ఫోర్ రన్నర్స్ ప్రత్యేక కేటగిరీలో అవార్డులను ప్రకటించారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు.

## త్వరలో 28 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు: మంత్రి హరీశ్ రావు

సంగారెడ్డి, సెప్టెంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): పేదలకు ఉచితాలు ఇవ్వొద్దని చెప్తున్న బీజేపీ ప్రభుత్వం వ్యాపారులకు మాత్రం వేల కోట్లు మాఫీ చేస్తున్నదని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేంద్ర సర్కార్ అన్నింటి ధరలు పెంచి పేదలపై భారం మోపిందన్నారు. గ్యాస్ సిలిండర్ ధర రూ.వెయ్యి దాటడంతో సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సంగారెడ్డి పట్టణంలో కొత్త పింఛనుదారులకు మంత్రి హరీశ్ రావు స్మార్టు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.2016 పెన్షన్ ఇస్తున్నామన్నారు. కర్ణాటకలోని బీజేపీ ప్రభుత్వం రూ.600 మాత్రమే పింఛన్ ఇస్తున్నదని విమర్శించారు.

రాష్ట్రంలో మొత్తం 40 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు పింఛన్లు అదిస్తున్నామని చెప్పారు. ఎవరూలేని వారికి పింఛను, బియ్యం భరోసా ఇస్తున్నాయని వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ వర్గాల వారికి పింఛన్లు ఇచ్చి సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నదని చెప్పారు.

పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి అమలు చేస్తున్నారని వెల్లడించారు. సొంత జాగాలో ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.3 లక్షలు ఇచ్చే కార్యక్రమాన్ని దసరా పండుగకు ప్రారంభిస్తామన్నారు. రెండు మూడు రోజుల్లో గ్రూప్ 4 నోటిఫికేషన్ వస్తుందని తెలిపారు. రాబోయే వారం రోజుల్లో 28 వేల ఉద్యోగాల భర్తీకి నియామక ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రి హరీశ్ రావు చెప్పారు.

## శ్రీలంకకు రిలీఫ్.. 2.9 బిలియన్ డాలర్ల రుణం ఇచ్చేందుకు ఐఎంఎఫ్ అంగీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: గతంలో మునుపెన్నడూ లేని విధంగా సంక్షోభంతో అల్లాడుతున్న శ్రీలంకకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఎ౦ఈ) ఊరట కల్పించింది. శ్రీలంకకు 2.9 బిలియన్ డాలర్ల రుణం అందించేందుకు అంగీకరించింది. 1948లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ద్వీప దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. విదేశీ మారకద్రవ్యం కొరతతో ఇబ్బందులుపడుతున్నది. ఈ కారణంతో అవసరమైన వస్తువులను దిగుమతి చేసుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నది.

ఈ క్రమంలో 2.9 బిలియన్ డాలర్ల ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ (ఇఈఈ) కింద 48 నెలల రుణం ఇచ్చేందుకు ఐఎంఎఫ్ అంగీకారం తెలిపిందని శ్రీలంక అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 48 నెలల్లో ఈ రుణం అందనున్నది. శ్రీలంకలో స్థూల ఆర్థిక స్థిరత్వం, అదే సమయంలో ఆర్థిక స్థిరత్వాన్ని పరిరక్షించడానికి రుణ సహాయం అందిస్తున్నట్లు పేర్కొంది. అయితే, ఆర్థిక సహాయానికి ముందు ఐఎంఎఫ్ అనేక దిద్దుబాటు చర్యలు చేపట్టాలని లంకకు సూచించింది. రుణ స్థోమతను నిర్ధారించడానికి, ఆర్థిక అంతరాన్ని తగ్గించడంలో సహాయపడేందుకు భాగస్వాములు, దాతల నుంచి రుణ సహాయాన్ని పొందాలని సూచించింది.

## కేఆర్ఎంబీ ఆర్ఎంసీ భేటీ మరోసారి వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 1: కృష్ణా నది యాజమాన్య బోర్డు రిజర్వాయర్ల పర్యవేక్షణ కమిటీ సమావేశం మరోసారి వాయిదాపడింది. శుక్రవారం (సెప్టెంబర్ 2న ) జరగాల్సిన సమావేశం.. ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. భేటీ ఆగస్టు చివరి వారంలో జరుగాల్సి ఉండగా.. సెప్టెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య కృష్ణా నదీ జలాల భాగస్వామ్యం, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్‌పీ) పవర్‌హౌస్‌ల నిర్వహణకు పటిష్టమైన యంత్రాంగాన్ని రూపొందించడం, రిజర్వాయర్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడడం తదితర కీలక అంశాలపై బోర్డు సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నది. అలాగే శ్రీశైలం, ఎన్ఎస్‌పీ రిజర్వాయర్ల రూల్ కర్వ్‌ల రూపకల్పనకు సంబంధించి మరో కీలకమైన అంశం కూడా సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం.


## భర్తకు దూరంగా ఉంటూ మరొకరితో సహజీవనం.. వివాహిత ఆత్మహత్య

హైదరాబాద్, సెప్టెంబర్ 1: రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని హైదర్‌గూడలో విషాదం చోటు చేసుకుంది. వివాహిత నాగలతా రెడ్డి ఆత్మహత్య చేసుకుంది. సుధీర్ అనే వ్యక్తి తనను మోసం చేశాడని ఆమె సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నది.

నాగలతారెడ్డికి కొన్నేండ్ల క్రితం వివాహం కాగా, భర్తకు దూరంగా ఉంటుంది. సుధీర్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఈ మధ్యకాలంలో అతను కూడా ఆమెతో బంధాలు తెంచుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాధితురాలు హైదర్‌గూడలో ఆత్మహత్య చేసుకుంది. సుధీర్ తనను మోసం చేశాడని సూసైడ్ నోట్‌లో నాగలతా రెడ్డి పేర్కొన్నది. ఈ ఆత్మహత్య ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### చరిత్రలో నేటినిజం


నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం



కం॥ కోమల సుగుణ చెలగుచు
సామరుడు మెచ్చు సుగుణ పాత్రుల వెల్లిక
ధామము గ చేసి కావగ
కామన లందింతు "పవన కల్యాణ"నకుమ !!

(సెప్టెంబర్ 2 పవన్ కళ్యాణ్ జననం..)

–రాధశ్రీ
సెల్:9494481210



## మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి తలసాని



హైదరాబాద్, సెప్టెంబర్ 1: ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు బోధన జరగాలనేది ప్రభుత్వ ఆలోచన అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.

'మన బస్తీ– మన బడి' కార్యక్రమంలో భాగంగా జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠాలు ఎలా చెబుతున్నారు?, భోజనం బాగుంటుందా? అని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలలో ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అని పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రెండు తరగతి గదులు నిర్మించాల్సి ఉందని తెలపగా.. ౦అఆఖ నిధులతో నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు.

సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం 7,200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు.

గత ప్రభుత్వాలు విద్యారంగంలో ఉన్న సమస్యల పరిష్కారం పై దృష్టి సారించలేదని విమర్శించారు.

కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా వైద్యాధికారి రోహిణి, కార్పొరేటర్ హేమలత, పద్మారావు నగర్ టీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## తిరుమల శ్రీవారి హుండీకి భారీగా ఆదాయం-ఆగస్టులో సరికొత్త రికార్డ్

తిరుమల,సెప్టెంబర్ 1: తిరుమల శ్రీవారికి వరుసగా ఆరో నెల కూడా ఆదాయం రూ. 100కోట్లు దాటింది.ఆగస్టులో 5, 5.15, 5.30, 5.86.. ఇలా రూ.5 కోట్లకు పైగా కానుకలు హుండీకి వచ్చాయి. అంతేకాదు గత నెలలో కేవలం 22 రోజులకే శ్రీవారి హుండీ ఆదాయం రూ.100 కోట్ల మార్కును దాటేసింది. ఆగస్టు నెల కూడా శ్రీవారి హుండీ ఆదాయం రూ.140 కోట్లు వస్తుందని భావించారు.. అనుకున్నట్లే రికార్డ్ నమోదైంది. తిరుమల శ్రీవారి హుండీకి భారీగా ఆదాయం వచ్చింది. ఆగస్టు నెలలో కూడా సరికొత్త రికార్డ్ నమోదైంది. గత నెలలో దాదాపు 22లక్షల 80వేల 84మంది భక్తులు స్వామి దర్శించుకోగా.. శ్రీవారికి హుండీ ద్వారా రూ.140కోట్ల 7లక్షల ఆదాయం లభించింది. దాదాపు 10లక్షల 79వేల 900మంది భక్తులు తలనీలాలు సమర్పించి శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

టీటీడీ అధికారికంగా దీనిపై ప్రకటన చేయాల్సి ఉంది. జులైలో 23.40లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆగస్టు నెలలోనే 1.07 కోట్ల శ్రీవారి లడ్డూలు విక్రయించగా.. శ్రీవారికి 10.97 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. 53.41 లక్షలమంది అన్నప్రసాదం స్వీకరించగా.. ఆదాయం ఏకంగా రూ.139.33 కోట్లు వచ్చింది. జులైలో కూడా కేవలం 21 రోజుల్లోనే శ్రీవారి హుండీ ద్వారా రూ.100 కోట్ల 75 లక్షల ఆదాయం వచ్చింది. జూన్ నెలలో శ్రీవారిని 23.23 లక్షలు మంది భక్తులు దర్శించుకున్నారు. 95.34 లక్షల లడ్డూ ప్రసాదాలు విక్రయించగా.. 50.61 లక్షలమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. 11.61 లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. అలాగే హుండీ ఆదాయం రూ.123.74 కోట్లు కాగా.. మే నెలలో రూ.130 కోట్లు వచ్చింది.

## కఠినమైన ప్రమాణాలు అనుసరిస్తేనే స్వచ్ఛమైన పాలు: కిశోర్ ఇందుకూరి

హైదరాబాద్, సెప్టెంబర్ 1: పాల ఉత్పత్తిలో ఇప్పుడు భారత్ ప్రపంచ దేశాలతో పోటీపడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పాలలో 23 శాతం ఒక్క భారత్‌లో ఉత్పత్తి అవుతున్నాయి. పాల ఉత్పత్తుల మార్కెట్ దేశ ఆర్థిక వ్యవస్థకు 5శాతం తోడ్పాటునందిస్తోంది. గత ఐదేళ్లుగా 6.4శాతం సీఏజీఆర్‌తో వృద్ధి చెందుతోంది. కాబట్టి ప్రజల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు దేశం నలుమూలలా పాలను చేరవేయడం కీలకం.


అదే సమయంలో పాలు, పాల ఉత్పత్తులు నిర్దిష్టమైన నాణ్యతా ప్రమాణాలనూ చేరుకోవడం కూడా ఎంతో అవసరం. అయితే, ఇక్కడ కల్తీ, యాంటీ బయాటిక్స్‌తో కూడిన పాలు డెయిరీ పరిశ్రమకు పెద్ద అవరోధంగా పరిణమిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని ఎంతోమంది పశువుల ఎదుగుదల, దిగుబడి పెంచడం కోసం పలు రకాల యాంటీబయాటిక్స్, హార్మోన్లను ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఈ౦ూ౦౦) ప్రమాణాలను అధిగమించి మరీ వాడుతున్నారు. స్వచ్ఛత, నాణ్యత లేని, ప్రాసెస్ చేయని పాల కారణంగా మధుమేహం, కిడ్నీ, కాలేయ వ్యాధులు, గుండె వ్యాధులు, ఆటిజంతో పాటుగా మనోవైకల్య సమస్యలూ కలుగుతున్నాయి. కల్తీ వల్ల చర్మవ్యాధులు కలగడంతో పాటు క్యాన్సర్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని ఆధునిక సంస్థలు సాంకేతికంగా అత్యాధునిక పద్ధతులు, అత్యంత కఠినమైన ప్రమాణాలను అనుసరించడం ద్వారా కల్తీలేని, స్వచ్ఛమైన పాలు వినియోగదారులకు చేరుతున్నాయనే భరోసా అందిస్తున్నారు.

## ఆగస్టులో భారీగా జీఎస్టీ వసూళ్లు..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: ఆగస్టు 2022 నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారీగా వసూళ్లయ్యాయి. ఆగస్టు నెలలో వసూలైన స్థూల జీఎస్టీ రాబడి రూ. 1,43,612 కోట్లు. ఇందులో సెంట్రల్ జీఎస్టీ రూ. 24,710 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ. 30,951 కోట్లుగా ఉంది. అలాగే ఐజీఎస్టీ రూ. 77,782 కోట్లుగా ఉంది. ప్రభుత్వం ఐజీఎస్టీ నుండి సెంట్రల్ జీఎస్టీకి రూ.29,524 కోట్లు, స్టేట్ జీఎస్టీకి రూ.25,119 కోట్లు సెటిల్ చేసింది. రెగ్యులర్ సెటిల్మెంట్ తర్వాత ఆగస్టు 2022 నెలలో కేంద్రం, రాష్ట్రాల మొత్తం ఆదాయం సీజీఎస్టీ రూ. 54,234 కోట్లు, ఎస్జీఎస్టీ రూ. 56,070 కోట్లుగా ఉంది.

గత ఏడాది ఆగస్టు నెలలో రూ.1,12,020 కోట్ల మేర జీఎస్టీ వసూలైంది. ఇప్పుడు వరుసగా ఆరు నెలలుగా నెలవారీ జీఎస్టీ ఆదాయాలు రూ. 1.4 లక్షల కోట్ల మార్కు కంటే ఎక్కువగా ఉన్నాయి. జూలై 2022 నెలలో 7.6 కోట్ల ఇ–వే బిల్లులు జనరేట్ అయ్యాయి. జూన్ 2022లో 7.4 కోట్ల ఇ-వే బిల్లులు జనరేట్ అయ్యాయి. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు నెలలో జీఎస్టీ రూ. 3,173 కోట్ల మేర వసూలైంది. గత ఏడాది ఆగస్టులో ఇది కేవలం రూ. 2,591 కోట్లుగా ఉంది. అంటే 22 శాతం వృద్ధి నమోదైంది. అలాగే తెలంగాణలో ఆగస్టు నెలలో జీఎస్టీ రూ.3,871 కోట్ల మేర వసూలైంది. గత ఏడాది ఆగస్టులో ఇది రూ.3,526 కోట్లుగా ఉంది. అంటే 10 శాతం వృద్ధి నమోదైంది.

## సాగర్‌కు భారీ వరద 10 గేట్లు ఎత్తివేత



నల్గొండ, సెప్టెంబర్ 1: నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి 80,580 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఎగువ నుంచి 2,14,231 క్యూసెక్కుల వరద వస్తుండగా, 1,31,231 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుతం 589.60 అడుగులుగా ఉన్నది. జలాశయం గరిష్ట నీటినిల్వ సామర్థ్యం 312 టీఎంసీలుకాగా, ఇప్పుడు 312.04 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి కాల్వ నుంచి 7381 క్యూసెక్కులు, ఎడమ కాల్వ నుంచి 8022 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## ఢిల్లీ అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నెగ్గిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: ఢిల్లీ అసెంబ్లీలో గురువారం జరిగిన విశ్వాస పరీక్షలో అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆప్ సర్కార్ విజయం సాధించింది. విశ్వాస పరీక్షలో 58 మంది ఎమ్మెల్యేలు కేజ్రీవాల్ సర్కార్‌కు అనుకూలంగా ఓటు వేశారు. 70 మంది సభ్యులు కలిగిన ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 62 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు.

ఆప్ సర్కార్‌ను కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, తమ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తూ చేపట్టిన ఆపరేషన్ లోటస్ విఫలమైందని కేజ్రీవాల్ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. బీజేపీ ప్రలోభాల నేపథ్యంలో ఢిల్లీ అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

విశ్వాస పరీక్షలో నెగ్గిన అనంతరం కేజ్రీవాల్ మాట్లాడుతూ ఢిల్లీలో ఒక ఆప్ ఎమ్మెల్యేను కొనుగోలు చేయడంలో కూడా బీజేపీ విఫలమైందని అన్నారు. తమకు 62 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, ఇద్దరు విదేశాల్లో ఉన్నారని, ఓ సభ్యుడు జైల్లో ఉండగా, మరో సభ్యుడు శాసనసభ స్పీకర్ అని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో మళ్లీ మండుతున్న ఎండలు

హైదరాబాద్, సెప్టెంబర్ 1: గ్రేటర్‌లో ఎండలు మండుతున్నాయి. ఉదయం నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి దాటి నమోదు అవుతుండటంతో ఉక్కపోత పెరిగింది. అయితే ఆకాశంలో మేఘాలు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరత్న తెలిపారు. సాధారణంగా మేఘాలు ఉన్నప్పుడు అవి సూర్యకిరణాలకు అడ్డుగా ఉండడం వల్ల ఎండ తీవ్రత మనపై పడదని, మేఘాలు లేనప్పుడు సూర్యకిరణాలు నేరుగా భూమిమీద పడడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వివరించారు.

వేసవితో పోల్చితే ఆ ఉష్ణోగ్రతలు తక్కువేనని, వరుసగా కురిసిన వానలతో చల్లటి వాతావరణానికి అలవాటు పడడం వల్ల చిన్నపాటి ఎండలు కూడా వేడిగా తలపిస్తున్నట్లు ఆమె తెలిపారు. వర్షాకాలంలో ఈపాటి ఎండలు సర్వసాధారణమేనని డైరెక్టర్ నాగరత్న స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా ఉత్తర కర్ణాటక నుంచి తమిళనాడు, మరఠ్వాడ మీదుగా కొనసాగుతున్న ఆవర్తన ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

## కాకినాడలో విజృంభిస్తున్న డెంగ్యూ.. ఇద్దరు మృతి

అమరావతి, సెప్టెంబర్ 1: కాకినాడ: జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు విజృంభిస్తున్నాయి. కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో పెద్ద సంఖ్యలో డెంగీ కేసులు నమోదయ్యాయి. వీరిలో ఇద్దరు మృతి చెందారు. మున్సిపల్, ప్రజారోగ్య విభాగం అధికారులు కాలుష్య నివారణ, పరిశుభ్రతపై దృష్టిపెట్టకపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా కేసులు పెరిగిపోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు అధికారికంగా జిల్లాలో 309 డెంగ్యూ కేసులు నమోదు కాగా.. గత నెల రోజుల్లోనే 250 కిపైగా కేసులు రావడం ఆందోళన కలిగిస్తున్న అంశం.

కాకినాడ జిల్లాతోపాటు కాకినాడ నగరంలో డెంగ్యూ ప్రబలడంతో ప్రజలు భయందోళన చెందుతున్నారు. మారుమూల గ్రామాల్లో వైద్యులు అందుబాటులో ఉండకపోవడం, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో మందులు దొరక్కపోవడంతో ప్రజలు అల్లాడుతున్నారు. వైద్యులు సక్రమంగా విధులు కావడం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ దవాఖానలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు వెళ్లేందుకు ప్రజలు భయపడుతున్నారు. చేసేదిలేక ప్రైవేట్ హాస్పిటళ్లను ప్రజలు ఆశ్రయించడంతో అవి కిటకిటలాడుతున్నాయి. ప్రైవేట్ దవాఖానాల్లో అన్ని పడకలు డెంగ్యూ రోగులతో నిండిపోయినట్లు తెలుస్తున్నది. ప్రైవేట్ దవాఖానలు అదనపు ఛార్జీలు డిమాండ్ చేస్తున్నప్పటికీ.. ప్రజలు తమ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పెద్ద మొత్తంలో ఖర్చు చేసేందుకు కూడా వెనకాడటం లేదు.

డెంగ్యూ జ్వరాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడంలో పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు పట్టించుకోవడం లేదని, పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కాకినాడ నగరంలోని కొన్ని డివిజన్లలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 26 కేసులు నమోదైనట్లు అధికారులు చెప్పారు. కేసుల సంఖ్య పెరగడంతో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గుర్తించిన హైరిస్క్ ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. స్మార్ట్ సిటీలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు 9వ డివిజన్‌లో ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కేఎంసీ కమిషనర్ కే రమేష్ పేర్కొన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చెందకుండా కేఎంసీ అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## తప్పిన ఘోర ప్రమాదం..40 మంది ప్రయాణికులు సేఫ్

అమరావతి, సెప్టెంబర్ 1: ఏపీలోని అనంతపురం జిల్లా హిందూపురం మండలం కొట్నూరులో ఘోర ప్రమాదం తృటిలో తప్పింది . జిల్లాలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. హిందూపురం నుంచి గోరంట్లకు కొట్నూరు గ్రామం మీదుగా 40 మంది కార్మికులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు వరద నీటి ఉద్ధృతికి పక్కకు ఒరిగిపోయింది.

అప్రమత్తమైన డ్రైవర్ ముందుకు వెళ్లకుండా అక్కడే నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది . ప్రమాదాన్ని గమనించిన ప్రయాణికులు వెంటనే బస్సు నుంచి దిగి ఒడ్డుకు చేరుకుని ప్రాణాలను కాపాడుకున్నారు. స్థానికులు క్రేన్ సహాయంతో బస్సును బయటకు తీసి పంపించారు.

## మాండ్యా జిల్లాలో వెల్లివిరిసిన మతసామరస్యం.. వినాయక పూజలో పాల్గొన్న ముస్లిం సోదరులు

బెంగళూరు, సెప్టెంబర్ 1: కర్ణాటకలో మతసామరస్యం వెల్లివిరిసింది. హిజాబ్ వంటి ఎన్ని వివాదాలు తలెత్తినా తామంతా ఒకటేనని హిందూ, ముస్లింలు నిరూపించారు. వినాయక చవితి సందర్భంగా మాండ్యా (ఓజీనిటఎజీ) జిల్లాలో జరిగిన గణనాథుని పూజలో (ఉజీనివబష్ట అష్ట్రజీబిబీతీబిష్ట్రతి) ముస్లిం సోదరులు పాల్గొన్నారు. విఘ్నాల అధిపతికి పూజలు చేశారు.

దేశవ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా కర్ణాటకలోని మాండ్యా జిల్లా బీడి కాలనీలో హిందువులు వినాయకుడని విగ్రహం ప్రతిష్టించారు. తొలి పూజల్లో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పదిరోజులపాటు జరుగనున్న ఈ వేడుకల్లో తాము కూడా పాలుపంచుకుంటామని ఓ ముస్లిం సోదరుడు తెలిపారు. కాగా, బీడి కాలనీలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉంటారు.

హుబ్బళ్లి–ధర్వాడ్‌లో ఉన్న ఈద్గా (ఇతిటణజీష్ట్ర) మైదానంలో గణేశ్ చతుర్థి ఉత్సవాలకు కర్ణాటక హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. అంజుమన్–ఈ–ఇస్లామ్ సంస్థ ఆధ్వర్యంలో ఉన్న ఈద్గా మైదానంలో వినాయక చవితి జరుపుకోవచ్చని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించింది.

## బారాముల్లాలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు జైషే ఉగ్రవాదులు హతం

శ్రీనగర్, సెప్టెంబర్ 1: జమ్ముకశ్మీర్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు టెర్రరిస్టులు హతమయ్యారు. బారాముల్లా (ఃజీతీజీఎబీశ్రీశ్రీజీ) జిల్లా సోపోర్ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కున్నారని భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో బుధవారం రాత్రి 11 గంటలు దాటిన తర్వాత స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు సోపోర్ టౌన్‌లోని బొమై ప్రాంతంలో కార్డన్ సెర్చ్ నిర్వహించాయి. ఈ క్రమంలో గాలింపు బృందాలపై ముష్కరులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పులు ఇద్దరు టెర్రరిస్టులు చనిపోయారని జమ్ము డీఐజీ విజయ్ కుమార్ చెప్పారు. ఉగ్రవాదుల కాల్పుల్లో సాధారణ పౌరుడు గాయపడ్డాడని అతడిని దవాఖానకు తరలించామన్నారు.

హతులను జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థకు చెందిన మహ్మద్ రఫీ, కైసర్ అశ్రఫ్‌గా గుర్తించామన్నారు. రఫీపై ఇప్పటికే రెండుసార్లు పీఎస్ఏ కింద కేసులు నమోదయ్యాయని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం సోపియాన్ జిల్లాలోని నక్బాల్ ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మృతిచెందారు. మృతుల్లో డానిష్ భట్ అనే సీరియల్ కిల్లర్ కూడా ఉన్నాడు. వారిని లష్కరే తొయిబాకు చెందినవారిగా గుర్తించారు.

# 3వ ప్రపంచ యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయా?!

## (01 సెప్టెంబర్ "ప్రపంచ యుద్ధం-2 ప్రారంభ దినం", 02 సెప్టెంబర్ 'ప్రపంచ యుద్ధం-2 ముగిసిన దినం' సందర్భంగా)

ప్రపంచ దేశాలు 'అల్లీస్ (ఫ్రాన్స్, యుకె, యుయస్, యుయస్‌యస్‌ఆర్, చైనా, పోలాండ్)' మరియు 'ఆక్సిస్ (జర్మనీ, జపాన్, ఇటలీ)' రెండు జట్లుగా ప్రపంచంలో ముఖ్య దేశాలు విడిపోయి 1939 నుంచి 1945 వరకు జరిగిన భీకర 2వ ప్రపంచ యుద్ధంలో 30 దేశాలకు చెందిన 100 మిలియన్ల జనాభా పాల్గొనడం, 85 మిలియన్ల సైనిక/సామాన్య ప్రజలు అపార ప్రాణ నష్టం, తొలి అణుబాంబుల విధ్వంసకర (హిరోషిమ, నాగసాకి) భయానక అనుభవాలు, యుద్ధ అనంతర కరువులు, వ్యాధుల వ్యాప్తి పీడలు, ఆస్తి విధ్వంసాలు, మారణహోమం, నరమేధం, అపార ఆర్థిక కుదుపులతో ప్రపంచ దేశాలు చరిత్రలోనే అత్యంత చేదు అనుభవాలను చవిచూశాయి. 'ఆక్సిస్' వర్గపు జర్మనీ, జపాన్ వర్గ దేశాలు అపార ఆస్తి ప్రాణ నష్టాలను నమోదు చేసుకోవడం, కనీసం 12 మిలియన్ల ప్రాణ నష్టం జరగడం అత్యంత బాధాకరం. విజేతలైన 'అల్లీస్' వర్గంలో కూడా దాదాపు 61 మిలియన్ల ప్రాణ నష్టం జరిగిందని తెలుస్తున్నది. ఒక్క సోవియట్ యూనియన్లోనే 27 మిలియన్లు, జర్మనీ 5.3 మిలియన్లు, చైనా 7.5 మిలియన్ల ప్రాణాలను కోల్పోవలసి వచ్చింది. వరల్డ్ వార్-2లో దాదాపు 87,000 మంది సైనికులు, లక్షకు పైగా సామాన్య జనం ప్రాణ త్యాగం చేశారు.

2వ ప్రపంచ యుద్ధం:

01 సెప్టెంబర్ 1939న హిట్లర్ నాజీ జర్మనీ సేనలు పోలాండ్‌పై దండయాత్ర చేయడంతో 2వ ప్రపంచ యుద్ధానికి బీజాలు పడ్డాయి. ఈ దాడిని ఖండించిన యుకె, ఫ్రాన్స్ దేశాలు 03 సెప్టెంబర్‌న జర్మనీపై యుద్ధం ప్రకటించడంతో భీకర ప్రపంచ యుద్ధం విధ్వంసక జడలను విప్పడం, ప్రపంచ దేశాలు రెండుగా గ్రూపులుగా విడిపోవడంతో యుద్ధ తీవ్రత మానవాళి మనుగడను ప్రశ్నార్థకం చేసింది. హిట్లర్ ఆత్మహత్య చేసుకోవడంతో జర్మనీ దురాక్రమణ చేసిన భూమిని వదిలేయడం, 08 మే 1945న బేషరతుగా జర్మనీ ఓటమిని అంగీకరించడం జరిగింది. ఓటమిని అంగీకరించని జపాన్‌లోని హిరోషిమ 06 ఆగష్టు 1945), నాగసాకి (09 ఆగష్టు 1945) నగరాలపై రెండు అణుబాంబులు వేయడంతో జపాన్ ఓటమిని అంగీకరించడం (15 ఆగష్టు)తో 2వ ప్రపంచ యుద్ధం 02 సెప్టెంబర్ 1945న ముగిసినట్లు ప్రకటన వెలువడింది.

ఐరాస భద్రతామండలికి అంకురార్పణ:

ప్రపంచ యుద్ధం-2 నేర్పిన గుణపాఠాన్ని గమనించిన ఐరాస సత్వరమే చొరవ తీసుకొని, ఇలాంటి యుద్ధాలు మానవాళికి శాపాలుగా మారుతాయని అంగీకరించి, ప్రపంచ యుద్ధాలను నిరోధించడంలో భాగంగా నాటి అగ్రరాజ్యాలైన యుయస్, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనా సభ్యుల శాశ్విత సభ్యత్వంతో కూడిన 'ఐరాస భద్రతా మండలి'ని ఏర్పాటు చేయడం మనకు విధితమే. అనంతర అర్థ శతాబ్దకాలం పాటు అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధ మేఘాలు కమ్ముకోవడం కూడా చూశాం.

3వ ప్రపంచ యుద్ధ మేఘాలు కమ్ముతున్నాయా..?

ప్రపంచ మానవాళి పరిణామ చరిత్ర మనకు అద్వితీయ గుణపాఠాలను నేర్పుతున్నది. యుద్ధాలు ఎవరు గెలిచిన మారణహోమం, మానవ వనరుల విధ్వంసం తప్పనిసరి అవుతున్నది. రెండు ప్రపంచ యుద్ధాలు పరిచయం చేసిన అపార మారణహోమం నుంచి మనందరిలో ఆత్మ విమర్శలకు దారులు తెరవాలి. శతాబ్దం దాటిన ప్రపంచ యుద్ధం-1, 75 ఏండ్ల దాటిన 2వ ప్రపంచ యుద్ధ క్షేత్రాల్లో కోట్ల ప్రాణాలు గాల్లో కలవడం, అపార ఆస్థి నష్టం నమోదు కావడం మనకు హెచ్చరిక కాలాలి. 3వ ప్రపంచ యుద్ధమే జరిగితే అత్యాధునిక ఆయుధాలు, అణు బాంబు విధ్వంసాలతో భూమి క్షణాల్లో బద్దలు కావడం ఖాయమని తెలుసుకోవాలి. ఓడిన వారు సర్వస్వాన్ని, గెలిచిన వారు భవిష్యత్తు తరాలను కోల్పోతారు. అమెరికాతో ఉత్తర కొరియా, ఇండియాతో చైనా/పాక్, తైవాన్‌తో చైనా దేశాల మధ్య అనాదిగా ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొని ఉంది. ఒకవేళ 3వ పిరపంచ యుద్ధమే జరిగితే శక్తివంతమైన క్షిపణులు (మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్), అణ్వాయుధాల అమ్ముల పొదలు భూగోళం దద్దరిల్లేలా గర్జనలు చేయనున్నాయి. సిరియా, అఫ్ఘానిస్థాన్, ఉత్తర కొరియాలు ప్రపంచ శాంతికి విఘాతాలుగా మారుతున్నాయి. వీటికి తోడుగా నేడు మరో 67 దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొని ఉంది.

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం:

నేడు ఏ రెండు అతి చిన్న దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైనా, మరో ప్రపంచ యుద్ధానికి కారణం కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమై నేటికీ కొనసాగుతున్నది. ఇప్పటికే ప్రపంచ దేశాలు రష్యా, ఉక్రెయిన్‌ల పక్షాన చేరడం, యుద్ధ సామాగ్రిని అందించడం, సంఘీభావాన్ని వ్యక్తం చేయడంతో గత 6 నెలలుగా యుద్ధం జరుగుతూ అపార నష్టాలకు కారణం అవుతున్నది. ఈ యుద్ధంలో 46,550 రష్యన్ సైనికులు మరణించారని ఉక్రెయిన్ ప్రకటించినప్పటికీ బిబిసి వివరాల ప్రకారం 25,000 రష్యాన్, 9,000 ఉక్రెయిన్ సైనిక బలగాలు మరణించినట్లు తెలిపింది. ఈ యుద్ధంలో అపార సంఖ్యలో ఇరుదేశాల సామాన్య ప్రజలు గాయపడి ఉంటారని అంచనా వేస్తున్నారు. ప్రపంచ దేశాలు శాంతి పావురాలను ఎగురవేస్తూ, వసుదైక కుటుంబ భావనలకు పట్టాభిషేకం చేస్తూ, సర్వమానవ సంక్షేమ దిశగా అడుగులు వేయాలని ఆశిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## ధర మద్దతు పథకం మరియూ ధర స్థిరీకరణ నిధి కింద సేకరించిన చనా (పప్పు)ను పంపిణీ చేయడం మరియు ధర మద్దతు పథకం కింద 25% నుండి 40%కి పెంచడానికి క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: ధర మద్దతు పథకం (ఖూూ) మరియు ధరల స్థిరీకరణ నిధి (ఖూఈ) కింద సేకరించిన పప్పు దినుసుల నిల్వల నుండి వివిధ సంక్షేమ పథకాలకు వినియోగించే ఛానా (పప్పులు)ను రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలకు చౌక రేటుతో పంపిణీ చేయడం కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదించింది. తుర్, ఉరద్ మరియు మసూర్‌లకు సంబంధించి ధర మద్దతు పథకం (ఖూూ) కింద ఇప్పటికే ఉన్న 25% నుండి సేకరణ పరిమాణంపై పరిమితిని 40% వరకు పెంచడం.

ఈ ఆమోదించబడిన పథకం కింద ప్రభుత్వం రూ.8 తగ్గింపుతో 15 లక్షల ఎం టీ (ఓ) చానాను పంపిణీ కోసం రాష్ట్రాలు/యుటిలకు అవకాశం ఇచ్చారు. ముందుగా వచ్చే వారికి తొలి ప్రాధాన్యత ప్రాతిపదికన పండించే రాష్ట్ర ధరపై కిలోకు 8 ల తగ్గింపు రాష్ట్రాలు/యుటిలకు ఇచ్చారు. తమ రాష్ట్రాలు/యుటిలలో మధ్యాహ్న భోజనం, ప్రజా పంపిణీ వ్యవస్థ, సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమాలు మొదలైన వారి వివిధ సంక్షేమ పథకాలు/ కార్యక్రమాలలో ఈ పప్పులను ఉపయోగించుకోవాలి. ఇది 12 నెలల కాలానికి లేదా 15 లక్షల మెట్రిక్ టన్నుల చానా నిల్వ ను పూర్తిగా పంపిణీ చేసే వరకు, ఏది ముందైతే అది పద్దతిలో ఒకేసారి పంపిణీ చేయబడుతుంది. ప్రభుత్వం రూ. ఈ పథకం అమలుకు 1200 కోట్లు వెచ్చించారు.

ఈ నిర్ణయాలు రాష్ట్రాలు/యుటిలు పౌరసరఫరాల వ్యవస్థ , మధ్యాహ్న భోజన పథకాలు మొదలైన వివిధ సంక్షేమ పథకాలలో చానాను ఉ పయోగించుకునేలా చేస్తాయి. దీని వల్ల గిడ్డంగుల స్థలాన్ని అందుబాటులో ఉంచడంతో పాటు, ధర మద్దతు పథకం కింద సేకరించిన తాజా నిల్వలను ఉంచడానికి రాబోయే రబీ సీజన్‌లో ఇది అవసరం. పప్పుధాన్యాల సాగులో రైతులకు లాభదాయకమైన ధరను పొందడంలో సహాయం చేస్తుంది, తద్వారా ఎక్కువ మంది రైతులు అధిక పెట్టుబడి పెట్టడం ద్వారా పప్పులను పండించేలా ప్రోత్సహిస్తుంది మరియు వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరను పొందడంలో వారికి సహాయపడుతుంది. అంతేకాకుండా, మన దేశంలో ఇటువంటి పప్పుధాన్యాల స్వయం సమృద్ధిని సాధించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

ఇటీవలి కాలంలో దేశం ముఖ్యంగా గత మూడు సంవత్సరాలలో చానా ను (పప్పులు) అత్యధికంగా ఉత్పత్తి చేసింది. ధర మద్దతు పథకం కింద రబీ 2019-20, 2020-21 , 2021-22 కాలంలో చానాను భారత ప్రభుత్వం రికార్డు స్థాయిలో సేకరించింది. దీని కారణంగా, పి ఎస్ ఎస్ మరియు పి ఎస్ ఎఫ్ ( ఖూూ ఉ ఖూఈ ) కింద రాబోయే రబీ సీజన్‌లో కూడా 30.55 లక్షల మెట్రిక్ టన్నుల చనా ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉంటుంది, చనా ఉత్పత్తి బాగానే ఉంటుందని అంచనా. 22-23 సంవత్సరం లో ధర మద్దతు పథకం వల్ల చానా కనీస మద్దతు ధర పెరుగుదలతో అదనపు సేకరణను సాధిస్తుంది.

## కర్ణాటక, త్రిపుర, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌లోని గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.4,189.58 కోట్లు గ్రాంట్-ఇన్-ఎయిడ్ విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్యయ విభాగం బుధవారం గ్రామీణ ప్రాంతాలకు గ్రాంట్లు అందించడానికి కర్ణాటక (రూ. 628.07 కోట్లు), త్రిపుర (రూ. 44.10 కోట్లు), ఉత్తరప్రదేశ్ (రూ. 2239.80 కోట్లు), ఆంధ్రప్రదేశ్ (రూ. 569.01 కోట్లు), గుజరాత్ (రూ. 708.60 కోట్లు) స్థానిక సంస్థలకు రూ.4,189.58 కోట్లు విడుదల చేసింది. ఈ గ్రాంట్-ఇన్-ఎయిడ్ కర్ణాటక, త్రిపుర, ఉత్తరప్రదేశ్‌లకు విడుదల అయిన 2022-23 సంవత్సరానికి సంబంధించిన టైడ్ గ్రాంట్లలో 1వ విడత, అలాగే ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌లకు విడుదల అయిన 2021-22 సంవత్సరపు టైడ్ గ్రాంట్ల 2వ విడత.

15వ ఆర్థిక సంఘం (ఎఫ్ సి -15) సిఫార్సు చేసిన (ఎ) (ఓడీఎఫ్) స్థితి పారిశుధ్యం, బహిరంగ మలవిసర్జన రహిత నిర్వహణ, (బి) తాగునీటి సరఫరా, వర్షపు నీటి సేకరణ, నీటి రీసైక్లింగ్ అనే రెండు కీలకమైన సేవలను మెరుగుపరిచేందుకు తాగునీరు ఉ పారిశుధ్య శాఖ సిఫార్సుల మేరకు గ్రామీణ స్థానిక సంస్థలకు (ఆర్ ఎల్ బిలు) టైడ్ గ్రాంట్లు విడుదల అయ్యాయి.

పంచాయితీ రాజ్ సంస్థలకు కేటాయించిన మొత్తం గ్రాంట్-ఇన్-ఎయిడ్‌లో 60 శాతం జాతీయ ప్రాధాన్యతలైన తాగునీటి సరఫరా, వర్షపు నీటి సంరక్షణ, పారిశుధ్యం (టైడ్ గ్రాంట్‌లుగా సూచిస్తారు) కోసం కేటాయించారు, అయితే 40 శాతం అన్ టైడ్ నిధులు స్థానిక నిర్దిష్ట అవసరాల కోసం పంచాయతీ రాజ్ సంస్థల విచక్షణ ప్రకారం వినియోగిస్తారు. .

స్థానిక సంస్థల గ్రాంట్లు గ్రామీణ స్థానిక సంస్థలకు కేంద్ర ప్రాయోజిత పథకాల కింద పారిశుధ్యం, తాగునీటి కోసం కేంద్రం.. రాష్ట్రం కేటాయించిన నిధుల కంటే అదనపు నిధులను నిర్ధారించడానికి ఉద్దేశించారు.

2021-22, 2022-23 సంవత్సరాలలో గ్రాంట్‌లకు అర్హత పొందాలంటే, గ్రామీణ స్థానిక సంస్థలు కొన్ని షరతులను నెరవేర్చాలి. పారదర్శకతను పెంపొందించడానికి, స్థానిక సంస్థలకు ఎన్నికలను సక్రమంగా నిర్వహించడానికి, స్థానిక సంస్థల వార్షిక అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయడానికి ఈ షరతులు నిర్దేశించారు.

టైడ్, అన్‌టైడ్ గ్రాంట్‌లు రెండింటినీ స్వీకరించడానికి, పబ్లిక్ డొమైన్‌లో కనీసం 25 శాతం స్థానిక సంస్థల ద్వారా ఆన్‌లైన్‌లో సిద్ధం చేయడం, అందుబాటులో ఉంచడం తప్పనిసరి, గత సంవత్సరం తాత్కాలిక ఖాతాలు, మునుపటి సంవత్సరం ఆడిట్ చేసిన ఖాతాలు రెండూ ఉండాలి. అంతేకాకుండా, ఖాతాలు తప్పనిసరిగా ఈ-గ్రామస్వరాజ్ ఆడిట్ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. సక్రమంగా ఎన్నికైన స్థానిక సంస్థలకు మాత్రమే గ్రాంట్ విడుదలవుతుంది.

అదనంగా, టైడ్ గ్రాంట్‌ను స్వీకరించడానికి అర్హత పొందేందుకు, గ్రామీణ స్థానిక సంస్థలు పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా కోసం వార్షిక కార్యాచరణ ప్రణాళిక వివరాలను కలిగి ఉన్న అభివృద్ధి ప్రణాళికలను ఈ-గ్రామస్వరాజ్ లో అప్‌లోడ్ చేయాలి. తాగునీటి సరఫరా కోసం వార్షిక కార్యాచరణ ప్రణాళికలో తాగునీటి సరఫరా, వర్షపు నీటి నిల్వ, నీటి రీసైక్లింగ్ గురించిన వివరాలు ఉంటాయి. పారిశుధ్యం కోసం వార్షిక కార్యాచరణ ప్రణాళిక ఓడీఎఫ్ స్థితి, నిర్వహణ, స్థానిక సంస్థలో ఎస్ ఏ డబ్ల్యూ ఎం జోక్యాల ప్రణాళిక, అమలును కలిగి ఉంటుంది. స్థానిక సంస్థలు తప్పనిసరిగా వినియోగ వివరాలను 15వ ఆర్థిక సంఘం వెబ్ సైట్ లో కూడా అప్‌లోడ్ చేయాలి.

## విద్యార్థులు చదువుపై ఏకగ్రత చూపినపుడే ఉత్తమ ఫలితాలు వస్తాయి... కలెక్టర్ కె శశాంక.

మహబూబాబాద్, సెప్టెంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 100 శాతం 10/10 జిజూజీ సాధించాలని జిల్లా కలెక్టర్ కె.శశంక విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి గౌతం పోట్రు తో కలిసి గురువారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం తరగతిని సందర్శించి జిల్లా కలెక్టర్ విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరిక్షల ఫలితాల్లో జిల్లాలో 33 మంది విద్యార్థులు 10/10 జిజూజీ సాధించారని , వచ్చే పదవతరగతి పరీక్షా ఫలితాల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 100 శాతం 10/10 జిజూజీ ర్యాంకులు సాధించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో అన్ని వసతులను సమకూరుస్తున్నామని దీనితో పాటు నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని విద్యార్థులు చదువుపై ఏకాగ్రత చూపి క్రమశిక్షణ కలిగి ఉన్నప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని కలెక్టర్ అన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో ఇప్పటికే ప్రతిపాదించిన పనులనుత్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాల సందర్శనలో భాగంగా వంటశాలను, డైనింగ్ హాలును, స్నానపు గదుల ప్రదేశాన్ని కలెక్టర్ తనిఖీ చేసి మరింత మెరుగైన నిర్వహణ ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. డైనింగ్ హాల్, ల్యాబ్ ఎక్విప్మెంట్, ఆట స్థలం,ప్రహరీ గోడ తదితర పనులతో పాటు ప్రధానంగా త్రాగునీరు, వినియోగపు నీటి సమస్య లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య సేవలకు గాను ప్రత్యేకంగా వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.విద్యార్థులతో వివిధ కమిటీ లను ఏర్పాటు చేసి నిర్వహణ పట్ల విద్యార్థులకు కూడా అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ డిప్యుటీ డైరెక్టర్ ఎర్రయ్య, ఎటిడీఓ సత్యవతి, డిసిడీఓ విజయ, ప్రిన్సిపాల్ నర్సయ్య ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



## ఇన్నోవేషన్ శాఖల మంత్రి డాక్టర్ బాన్ గిన్సోసి ఇమ్మాన్యుయేల్ 'బ్లేడ్' జిమాండేతో శ్రీద్వైపాక్షిక సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈ రోజు ఇండోనేషియా లోని బాలి లో దక్షిణాఫ్రికా రిపబ్లిక్ ఉన్నత విద్య, సైన్స్, ఇన్నోవేషన్ శాఖల మంత్రి డాక్టర్ బాన్ గిన్సోసి ఇమ్మాన్యుయేల్ 'బ్లేడ్' జిమాండే తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు.

విద్యా, నైపుణ్యాభివృద్ధి భాగస్వామ్యాలు, ద్వైపాక్షిక విద్య సహకారాన్ని బలోపేతం చేయడంపై రెండు దేశాల మంత్రులు ఫలవంతమైన చర్చలు జరిపారు.

హెచ్ ఇ ఐ లు, నైపుణ్య సంస్థల మధ్య సమన్వయం, నైపుణ్యాల అభివృద్ధిలో అర్హతల పరస్పర గుర్తింపు, సామర్థ్యం పెంపు కోసం సంస్థాగత యంత్రాంగాలను అభివృద్ధిచేయడానికి మంత్రులు అంగీక రించారు.

ఇప్పటికే ఉన్న సహకారాన్ని మరింతవిస్తరించడానికి, విద్య లో ద్వైపాక్షికసహకారానికి ఉన్న పూర్తి అవ కాశాలను సాకారం చేసుకోవడానికి రెండు దేశాల మధ్య విద్య పై ఒక సంయుక్త కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేయాలని కూడా వారునిర్ణయించారు.

జాతీయ విద్యా విధానాన్ని (ఎన్.ఇ.పి). ప్రవేశపెట్టడం తో భారతీయ విద్య అంతర్జాతీయాకరణకు మార్గం సుగమం అయిందని శ్రీ ప్రధాన్ అన్నారు.

భారత, దక్షిణాఫ్రికా సంబంధాలు

సన్నిహితంగాను, స్నేహపూర్వకంగాను ఉన్నాయని, అవి భాగస్వామ్య విలువలు, పరస్పర ప్రయోజనాలలో వ్రేళ్ళునుకు పోయాయని శ్రీ ప్రధాన్ అన్నారు

విద్య, నైపుణ్యాల అభివృద్ధిలో భారత దేశ కార్యాచరణకు మరింత బలం చేకూర్చడానికి, జి 20 ఎడ్ డబ్ల్యుజి ఎజెండాను ముందుకు తీసుకువెళ్ళడంలో భారతదేశ అధ్యక్ష పదవికి మద్దతు ఇచ్చినందుకు డాక్టర్ జిమాండేకు శ్రీ ప్రధాన్ ధన్యవాదాలు తెలిపారు.

ఇండోనేషియాలోని బాలిలో ఉన్న గుస్తీ

బగసు సుగ్రీవా యూనివర్సిటీని శ్రీ ప్రధాన్ సందర్శించారు. ఈ విశ్వవిద్యాలయం ఇండోనేషియా బహుళత్వ నైతికతకు ప్రతిబింబం అని, ఇండోనేషియా -భారతదేశం మధ్య ఉమ్మడి మూలాలు, గుర్తింపు ,లోతైన సాంస్కృతిక అనుసంధాన ప్రతీక అని మంత్రి ప్రధాన్ అన్నారు.

భారత దేశం లోని హెచ్ ఇ ఐ లతో సంస్థాగత సంబంధాలు, సంస్కృత భాష , తత్వ శాస్త్రం, ఆయుర్వేదం, యోగా రంగాలలో విద్యాసహకారానికి అవకాశాలను ఆయన పరిశీలించారు.

సుగ్రీవా విశ్వవిద్యాలయం భారతీయ హెచ్.ఇ.ఐ ల మధ్య బలమైన అకడమిక్ సహకారం ,విద్యార్థుల మార్పిడి, హిందూమతం అవగాహనను విస్తృతం చేయడానికి ,భాగస్వామ్య ఆధ్యాత్మిక, సాంస్కృతిక ,ఆర్థిక సంబంధాలను విస్తరించడానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన అన్నారు.

శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ బాలి లోని అంతర్జాతీయ పర్యాటక సంస్థ ,బిజినెస్ (ఇన్ స్టిట్యూట్ పరివిసత డాన్ బిస్నిస్ ఇంట ర్నేష న ల్ ) ను కూడా సందర్శించారు.

శిక్షణా సౌకర్యాలు, నైపుణ్య కార్యక్రమాలు, క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ లు, విద్యార్థుల చలనశీలతకు మార్గాలు , భవిష్యత్తు ప్రణాళికల గురించి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ సమీక్షించారు.

నైపుణ్యాలలో సహకారం పర్యాటక పరిశ్రమను ప్రోత్సహిస్తాయని, ప్రయాణ , పర్యాటక, ఆతిథ్య, వ్యాపార రంగాలలో సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి తోడ్పడడంతో పాటు ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించ డానికి దోహద పడుతుందని శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

## అంతర్జాతీయ రాన్సమ్‌వేర్ ఇనిషియేటివ్-రెసీలియన్స్ వర్కింగ్ గ్రూప్ లో భాగంగా 13 దేశాలకు సైబర్ భద్రతా ప్రయోగం సినర్జీని నిర్వహించిన సిఇఆర్‌టి-ఐఎన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియేట్ (ఎన్ఎస్‌సిఎస్- తీయ భద్రతా మండలి సెక్రటేరియేట్) నాయకత్వంలో అంతర్జాతీయ రాన్సమ్‌వేర్ ఇనిషియేటివ్- రెసీలియన్స్ వర్కింగ్ గ్రూప్ లో భాగంగా 13 దేశాలకు సైబర్ భద్రతా ప్రయోగం సినర్జీని భారత ఎలక్ట్రానిక్స్ ఉ ఐటి మంత్రిత్వ శాఖ నేతృత్వంలో కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం (సిఇఆర్‌టి- ఐఎన్), సైబర్ సెక్యూరిటాఈ ఏజెన్సీ ఆఫ్ సింగపూర్ (సిఎస్ఎ) సహకారంతో విజయవంతంగా రూపొందించి, బుధవారం నిర్వహించింది.

ఈ ప్రయోగ ఇతివృత్తం రాన్సమ్‌వేర్ దాడులను ఎదుర్కొనేందుకు పటిష్టమైన నెట్‌వర్క్‌ను నిర్మించడం. ఈ ప్రయోగానికి దృశ్య వివరణను వాస్తవ సైబర్ ఘటనల నుంచి తీసుకున్నారు. దేశీయ స్థాయి (పరిమిత ప్రభావం) రాన్సమ్‌వేర్ సంఘటన ప్రపంచ సైబర్ భద్రతా సంక్షోభానికి దారి తీసిన ఘటనను తీసుకున్నారు.

సినర్జీని సిఇఆర్‌టి- ఐఎన్ తన ప్రయోగ సిమ్యులేషన్ (కృత్రిమ వాతావరణ) వేదికపై ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. జాతీయ సిఇఆర్‌టిలు/ సిఎస్ఐఆర్‌టిలు, భద్రతా ఏజెన్సీలు, సహా వివిధ ఏజెన్సీల నుంచి కూర్పుతో ఏర్పడిన జాతీయ క్రైసిస్ మేనేజ్‌మెంట్ బృందంగా ప్రభుత్వ రాష్ట్రం పాల్గొన్నది. ఈ ప్రయోగం నిర్దిష్ట లక్ష్యం అంచనా వేయడం, పంచుకోవడం, వ్యూహాలను, సభ్య రాష్ట్రాల ఆచరణను మెరుగుపరిచి రాన్సమ్‌వేర్ ఉ సైబర్ దోపిడీ దాడులకు వ్యతిరేకంగా బలమైన నెట్‌వర్క్ ను నిర్మించడం.తన లక్ష్యాలను నెరవేర్చడమే కాక, సిఆర్ ఐ సభ్య రాష్ట్రాలు రాన్సమ్ దాడులను ఎదుర్కొనేందుకు, బలమైన నెట్‌వర్క్ నిర్మించడం కోసం మెరుగైన సహకారానికి అంతర్ దృష్టిని అందించింది.

## జీవవైవిధ్యం సంరక్షణ రంగంలో భారతదేశానికి మరియు నేపాల్ కు మధ్య ఎమ్ఒయు పై సంతకాల కుఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: జీవ వైవిధ్య సంరక్షణ విషయం లో నేపాల్ ప్రభుత్వం తో ఒక అవగాహనపూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) పై సంతకం చేయాలంటూ పర్యావరణం, అడవులు మరియు జలవాయు పరివర్తన మంత్రిత్వ శాఖ చేసిన ఒక ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. ఇరు దేశాల మధ్య కారిడర్ ల ను మరియు పరస్పరం జతపడ్డ క్షేత్రాల ను పున:ప్రారంభించడం తో పాటు జ్ఞ?నాన్ని మరియు సర్వోత్తమ పద్ధతుల ను ఒక పక్షాని కి మరొక పక్షం వెల్లడి చేసుకోవడం సహా వనాలు, వన్యజీవులు, పర్యావరణం, జీవ వైవిధ్య సంరక్షణ మరియు జలవాయు పరివర్తన ల రంగం లో సహకారాన్ని, సమన్వయాన్ని ప్రోత్సహించడం మరియు బలపరచడం ఈ ప్రతిపాదన యొక్క ఉద్దేశ్యాలు గా ఉన్నాయి.

ఉభయ దేశాల మధ్య కారిడర్ ల ను మరియు పరస్పరం జతపడ్డ క్షేత్రాల ను పున:ప్రారంభించడం తో పాటు జ్ఞ?నాన్ని మరియు సర్వోత్తమ పద్ధతులను ఒక పక్షాని కి మరొక పక్షం వెల్లడి చేసుకోవడం సహా వనాలు, వన్యప్రాణులు, పర్యావరణం, జీవవైవిధ్య సంరక్షణ మరియు జలవాయు పరివర్తన ల రంగం లో ఉభయ పక్షాలు ఒక పక్షాని కి మరొక పక్షం సహకరించుకోవడాన్ని, సమన్వయపరచుకోవడాన్ని ప్రోత్సహించడం లో మరియు బలపరచడం లో ఈ అవగాహనపూర్వక ఒప్పంద పత్రం సాయపడుతుంది.

## పశ్చిమ బెంగాల్‌లో ఆదాయపు పన్ను శాఖ సోదాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: కోల్‌కతా కేంద్రంగా పని చేస్తున్న రెండు ప్రముఖ స్థిరాస్తి రంగంలోని గ్రూపు సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ 18.08.2022న సోదాలు నిర్వహించి పలు ఆస్తులను జప్తు చేసింది. సోదాలు నిర్వహిస్తున్న సమయంలో వివిధ ఆధార పత్రాలు, డిజిటల్ డేటాతో సహా పెద్ద సంఖ్యలో నేరారోపణ సాక్ష్యాలు కనుగొన్నారు. వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదు లావాదేవీలు, ఆన్-మనీ రసీదులకు సంబంధించిన ఆధారాలు కూడా ఈ సోదాలు ఐటీ శాక అధికారులకు లభించాయి. సోదాలలో లభించిన డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ డేటా ప్రకారం షెల్ కంపెనీల ద్వారా లెక్క చూపని డబ్బును అక్రమ మార్గంలో మళ్లించినట్టుగా ఆధారాలను సూచిస్తున్నాయి. ఇంకా, ఐటీ సోదాల సమయంలో దొరికిన కొన్ని ఆధారాలు భూసేకరణలో కూడా లెక్కలో చూపని నిధులను ఉపయోగించినట్టు తెలుపుతున్నాయి. బూటకపు పెట్టుబడులను విక్రయించడం ద్వారా షేర్ క్యాపిటల్, షేర్ ప్రీమియం మరియు అసురక్షిత రుణాల రూపంలో లెక్కలోకి రాని నిధులను ఇన్ఫ్యూషన్ చేయడానికి షెల్ కంపెనీలను ఉపయోగించినట్టుగా ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన ముఖ్య వ్యక్తులూ అంగీకరించారు. సోదాలలో ఇప్పటివరకు మొత్తం లెక్కలో చూపని రూ. 250 కోట్ల ఆదాయాన్ని సోదాలు నిర్వహించిన సమయంలో 16 బ్యాంక్ లాకర్లు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతోంది.

## పశ్చిమ బెంగాల్‌లో ప్రముఖ ట్రాన్స్‌మిషన్ టవర్ ఉత్పత్తి గ్రూపుపై సోదాలు నిర్వహించిన ఆదాయపు పన్ను శాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: విద్యుత్ ప్రసార ఉ పంపిణీ (టిడడి- ట్రాన్స్‌మిషన్ ఉ డిస్ట్రిబ్యూషన్) వ్యవస్థ, ఉక్కు వ్యవస్థలు, ఉక్కు ఇఆర్‌డబ్ల్యు పైపులు, పాలిమర్ ఉత్పత్తులు తదితరాల ఉత్పత్తిలో నిమగ్నమై ఉన్న కొలకతాలోని ప్రముఖ గ్రూప్‌పై ఆదాయ పన్ను శాఖ సోదాలు, స్వాధీనం ఆపరేషన్‌ను 24-08-2022న నిర్వహించారు. సోదాలు భాగంగా పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్‌లలో విస్తరించి ఉన్న 28 ఆవరణలలో జరిగాయి.

సోదాలు నిర్వహిస్తున్న క్రమంలో గ్రూపు చేపట్టిన వివిధ పన్ను ఎగవేత పద్ధతులను కనుగొన్నారు. నకిలీ ఖర్చును బయిటపెట్టే పత్రాలు, డిజిటల్ డాటా, వెల్లడించని నగదు అమ్మకాల వంటి నేరారోపణ సాక్ష్యాలు పెద్ద ఎత్తున వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా, స్తిరాస్తుల కొనుగోలు, లెక్కలో చూపని నగదు రుణాల కోసం లెక్కల్లో చూపని నగదును ఉ పయోగించిన సాక్ష్యాలను కనుగొని, స్వాధీనం చేసుకున్నారు.

తన ప్రధాన పనులకు అకామడేషన్ ఎంట్రీలను అందించేందుకు అనేక షెల్ కంపెనీలను గ్రూప్ ఉపయోగించుకున్నట్టు స్వాధీనం చేసుకున్న సాక్ష్యాల ప్రాథమిక విశ్లేషణ వెల్లడించింది. లెక్కల్లో చూపని డబ్బును వాటా మూలధనం/ అసురక్షిత రుణం ముసుగులో గ్రూపు వ్యాపారంలోకి షెల్ కంపెనీలు తిరిగి పంపినట్టు కనుగొన్నారు. ఇందుకు అదనంగా, అనేక షెల్ కంపెనీల అల్లిక ద్వారా మొత్తం రూ. 150 కోట్లకు పైగా విలువైన అకామడేషన్ ఎంట్రీలను కూడా కనుగొన్నారు.

ఈ సోదా చర్యలు ఇప్పటివరకూ మొత్తం రూ. 250 కోట్లకు పైగా లెక్కల్లోకి ఆదాయాన్ని కనుగొనడానికి దారి తీశాయి.

## 861.30 ఎల్ఎంటీ వరి సేకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 2021-22 ఖరీఫ్ పంట కాలంలో సెంట్రల్ పూల్ కోసం సేకరిస్తున్న వరి ధాన్యం సేకరణ సజావుగా లక్ష్యాల మేరకు సాగుతున్నది. సెంట్రల్ పూల్ కోసం 30.08.2022 నాటికి నీట 881.30 ఎల్ఎంటీల ( 759.32 ఎల్ఎంటీ ఖరీఫ్ పంట, 121.98 ఎల్ఎంటీ రబీ పంట) వరి ధాన్యం సేకరించడం జరిగింది. కనీస మద్దతు చెల్లించి పంటను సేకరించడం వల్ల 130.65 మంది రైతులు ప్రయోజనం పొందారు. కనీస మద్దతు ధరగా రైతులకు 1,72,734.69 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది.

2022-23 పంట కాలంలో 30.08.2022 నాటికి 187.92 ఎల్ఎంటీల గోధుమలను సేకరించడం జరిగింది.

# అనారోగ్యంతో విద్యార్థి మృతి.. కుటుంబీకుల ఆందోళన

ఆదిలాబాద్, సెప్టెంబర్ 1: ఆసిఫాబాద్ లో గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని మృతి కలకలం రేపుతోంది. గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో బీజెడ్సీ రెండో సంవత్సరం చదువుతుంది.. అయితే.. గత రెండు రోజులుగా విద్యార్థిని విష జ్వరంతో బాధపడుతుంది. గురువారం పరిస్థితి విషమించడంతో కరీంనగర్ లోని ఓ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లనే చనిపోయిందని మృతదేహంతో ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేషియాతో పాటు ప్రభుత్వ ఉగ్యోగం ఇవ్వాలని విద్యార్థి సంఘాలు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ని అభినందించిన కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకటకృష్ణ




రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ అధికారి నిర్వహించిన సుస్థిర అభివృద్ధి అవకాశాలు మరియు సవాళులు అనే అంశంపై సెమినార్ లో పాల్గొనిఅభినందించిన కలిసి ఫండ్స్ అర్బన్ విభాగం నుండి మరియాల స్ఫూర్తి అను 10వ తరగతి విద్యార్థిని వేములవాడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నుండి జిల్లా స్థాయికి ఎంపిక కావడం తమకెంతో గర్వంగానూ మరియు ఆనందదాయకమైన విషయమని పాఠశాల డైరెక్టర్ శ్రీసన్నిధి వెంకటకృష్ణ మరియు ప్రిన్సిపల్ కళ్యాణ్ కుమార్ విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు0

# కిక్కిరిసిన బస్సు.. జారిపడ్డ స్టూడెంట్..

చెన్నై, సెప్టెంబర్ 1: తమిళనాడు కంచీపురం జిల్లాలోని ఓ బస్సు.. ప్రయాణికులు, విద్యార్థులతో కిక్కిరిసిపోయింది. దీంతో చాలా మంది విద్యార్థులు ఫుట్ బోర్డింగ్ ప్రయాణం చేస్తున్నారు. బస్సు వేగంగా దూసుకెళుండగా, ఓ విద్యార్థి బస్సులో నుంచి జారిపడ్డాడు. బస్సు వెనుక చక్రాలకు ఇంచు దూరంలోనే పడిపోయాడు బాలుడు. అయితే ఆ స్టూడెంట్ ప్రాణాలతో బయటపడ్డాడు. ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో బస్సు డ్రైవర్, తోటి విద్యార్థులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# తిరుమలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన రేంజ్ డీఐజీ

తిరుమల, సెప్టెంబర్ 1: కరోనా ప్రభావంతో రెండు సంవత్సరాల పాటు నిర్వహించనిసాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈసారి వైభవంగా జరిపేందుకు టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లను ప్రారంభించారు. రెండు రోజుల క్రితం టీటీడీ అధికారులు పోలీసులతో నిర్వహించిన సమావేశం అనంతరం ఇవాళ రాయలసీమ రేంజ్ డీఐజీ రవిప్రకాశ్ ఆలయ మాడ వీధుల్లో పలు ప్రాంతాలను పరిశీలించారు.

దసరా పండుగ, సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు భక్తుల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. రెండు సంవత్సరాల తర్వాత బ్రహ్మోత్సవాలను మాడ వీధుల్లో నిర్వహిస్తుండడం ఇదే ప్రథమమని వెల్లడించారు. గరుడ వాహన సేవ రోజునా ఐదు నుంచి ఆరు లక్షల మంది భక్తులు వచ్చే ఆవకాశం చెప్పారు.

టీటీడీ, పోలీసులు సూచనలు పాటిస్తే ఎలాంటి ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంతంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడానికి భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణలో అర కోటికి చేరిన ఆసరా పెన్షన్లు : మంత్రి ఎర్రబెల్లి



జనగామ, సెప్టెంబర్ 1: రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల సంఖ్య అరకోటికి చేరిందని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయి పెన్షన్ ఇస్తున్న దాఖలాలు లేవు. ఇది సీఎం కేసీఆర్ మాట తప్పని పనితీరుకు, మడమ తిప్పని నిజాయితీకి ఒక ఉదాహరణ మాత్రమేనని పంచాయతీరాజ్ శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

జనగామ జిల్లా పాలకుర్తి మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం మంత్రి కొత్త ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చే నాటికి 20 లక్షలుగా ఉన్న పెన్షన్ల సంఖ్యను తెలంగాణ వచ్చాక 40 లక్షలకు పెంచామని మంత్రి తెలిపారు.

తాజాగా 65 సంవత్సరాల వయసు నుండి 57 సంవత్సరాలకు కుదిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా మరో 10 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనట్లు మంత్రి వివరించారు. ఈ మొత్తం సంఖ్య యాభై లక్షల దరిదాపులకు చేరిందనిఆయన పేర్కొన్నారు. అన్నారు.

కేంద్రం 200 కోట్లు మాత్రమే ఇస్తూ ఆరు లక్షల మందికి పెన్షన్లు అందజేస్తుందని, అదే తెలంగాణ ప్రభుత్వం 50 లక్షల మందికి ఏడాదికి 1200 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని మంత్రి తెలిపారు.

ఇచ్చిన్న మాట నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని, మ్యానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలను అమలు చేస్తున్న మహోన్నతమైన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. టీఆర్ఎస్ పథకాలను కాపీ కొట్టి బిజెపి పార్టీ గొప్పలు చెప్పుకుంటున్నదని మంత్రి ఎద్దేవా చేశారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, కొత్త పెన్షన్ లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# 5న నిజామాబాద్‌కు సీఎం కేసీఆర్.. ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి వేముల



నిజామాబాద్, సెప్టెంబర్ 1: సెప్టెంబర్ 5 న నిజామాబాద్‌లోని గిరిరాజ కళాశాల మైదానంలో జరుగునున్న సీఎం కేసీఆర్ బహిరంగసభ ఏర్పాట్లను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం పరిశీలించారు.

సభాస్థలి, పార్కింగ్ ఏర్పాట్లపై టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, స్థానిక ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తాతో కలిసి సభా ఏర్పాట్లపై చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నూతన కలెక్టరేట్, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం బహిరంగసభలో సీఎం కేసీఆర్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారన్నారు. సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ప్రతి టీఆర్ఎస్ కార్యకర్త ఓ కేసీఆరే అని,పెద్ద ఎత్తున జిల్లా నుంచి టీఆర్ఎస్ శ్రేణులు బహిరంగ సభకు తరలి రానున్నారు.

మంత్రి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# ఇచ్చిన మాట నిలుపుకున్న గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ : మంత్రి వేముల



నిజామాబాద్, సెప్టెంబర్ 1: ఇచ్చిన మాట మేరకు ఎన్ని ఇబ్బందులున్నా కొత్త పెన్షన్లు మంజూరు చేసిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలో వెయ్యి మంది లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలు అందజేశారు. లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నిజామాబాద్ నగరం అందరూ ఆశ్చర్య పోయే విధంగా అభివృద్ధి చెంతుదున్నది. ఇందుకు ప్రభుత్వ కృషితో పాటు స్థానిక ఎమ్మెల్యే బిగాల గుప్తా కృషి ఉందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు తెలంగాణలో 22లక్షల మందికి మాత్రమే పెన్షన్లు వచ్చేవి. కానీ, ఇపుడు పెన్షన్ల సంఖ్య 48 లక్షలకు చేరుకుందన్నారు.

నేడు 10 లక్షల కొత్త పెన్షన్లు కలుపుకొని 12 వేల కోట్ల రూపాయలు పెన్షన్ల కోసం చెల్లిస్తున్నది వాస్తవం కాదా.. ప్రజలు ఇది గమనించాలన్నారు. కాంగ్రెస్,బీజేపీ నేతలు పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలు గమనించాలన్నారు.

మనకంటే రెట్టిపు జనాభా ఉన్న గుజరాత్‌లో కేవలం 13 లక్షల మందికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారు. కానీ మన దగ్గర 48 లక్షల మందికి ఇస్తున్నామని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు.

# జీవితంలో స్థిరపడాలంటే కష్టపడి చదవాలి : మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 1: జీవితంలో స్థిరపడాలంటే కష్టపడి చదవాలని, అందుకు స్థిరమైన లక్ష్యం, గొప్ప వ్యక్తిని కావాలని ఆలోచన ఉండాలని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కుటుంబంలో ఒక ఆడబిడ్డ బాగుపడితే ఆ కుటుంబం అంతా బాగుపడుతుందని, తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడాలని కోరారు.

మహబూబ్ నగర్ స్టేడియం గ్రౌండ్స్ సమీపంలో రూ. 1.70 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ గిరిజన కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించి మాట్లాడారు. 70 ఏళ్లలో ఏ ప్రభుత్వమైనా పేద విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించాలనే ఆలోచన చేసిందా అని ఆయన ప్రశ్నించారు. ఎంతో వెనుకబాటు గురైన తండాలను సమైక్య ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.

నాటు వైద్యంతో కష్టాలు పడ్డారని, తాగునీటికి ఇబ్బంది పడేవారని, సరైన వసతులు లేక గిరిజన విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష అయ్యేదని, మౌలిక వసతులు ఏమాత్రం అందే పరిస్థితి ఉండేది కాదన్నారు.

తండాలను తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలుగా మార్చడమే కాకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి కష్టాలను తీర్చమన్నారు. తండాల్లో బాల్య వివాహాలు ఆపేందుకు కల్యాణ లక్ష్మి లాంటి పథకం ఎంతో ఉపయోగంగా మారిందన్నారు.రూ. 1.10 కోట్ల వ్యయంతో గిరిజన భవన్ నిర్మిస్తున్నామని, అక్కడికి సమీపంలోనే సేవాలాల్ మహారాజ్ గుడిని కూడా నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎదిరలో రూ. 4.20 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మిస్తున్నామని, అక్కడికి సమీపంలోనే రూ. 2.70 కోట్లతో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ కూడా నిర్మించామని మంత్రి తెలిపారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా గిరిజన భవన్ కూడా ఏర్పాటు చేస్తున్నామనని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కొత్త మోడల్ ఎస్ఎంసీ సబ్-ఎంక్వైరీ కౌంటర్ ప్రారంభం



తిరుమల, సెప్టెంబర్ 1: తిరుమలలోని ఎాఓఅ ప్రాంతంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి కొత్త మోడల్ సబ్-ఎంక్వైరీని ప్రారంభించారు. ఇదే కౌంటర్ తరహాలో మరో 19 సబ్ ఎంక్వైరీ కౌంటర్‌లను పునరుద్ధరించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. కొత్త కౌంటర్ల ద్వారా భక్తులకు గదులు కేటాయించారు.


కొత్త మోడల్ సబ్-ఎంక్వైరీలో 25 మంది యాత్రికులు సీటింగ్ కెపాసిటీని మూడు కౌంటర్లతో కేటాయించారు. లోపలి గోడలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించే దేవతల చిత్రాలతో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం లో ఎస్ఈ 2 జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఈవోఆర్ 2 భాస్కర్, ఈఈలు సురేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, డీఈ తిరుమల రవిశంకర్ రెడ్డి, వీజీఓలు బాలిరెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్

సూర్యాపేట, సెప్టెంబర్ 1: బీజేపీ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. మునుగోడు ఉప ఎన్నిక ఉండదు.. ముందస్తు ఎన్నికలు వస్తాయన్న రాజగోపాల్ కామెంట్స్‌పై మంత్రి జగదీశ్ రెడ్డి స్పందించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

మునుగోడు ఉప ఎన్నికల సర్వేల్లో బీజేపీ మూడో స్థానంలో ఉందని పలు సర్వేసంస్థలు వెల్లడిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాజీనామా అనంతరమే ఉప ఎన్నిక జరుగుతుందని చెప్పిన వారు.. ఇప్పుడు ఓటమి భయంతో వెనుకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ముందస్తు ఎన్నికలపై బీజేపీ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒక్క నియోజకవర్గంలోనే ఎన్నికలు ఎదుర్కోలేని వాళ్ళు ముందస్తు గురించి మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. దేశం కోసం పని చేసే సైనికులను , రైతులను ఆదుకుంటే విమర్శించడం విపక్షాల హ్రస్వ దృష్టికి నిదర్శనమని చెప్పారు. సరిహద్దులను కాపాడే సైనిక జవాన్ల త్యాగం గొప్పతనం గుర్తించలేని గొప్ప దేశ భక్తులు విపక్ష నాయకులు అని మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన మంత్రి హరీశ్ రావు



సంగారెడ్డి, సెప్టెంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలోని నందికంది గ్రామంలో గల రామ లింగేశ్వర స్వామి ఆలయాన్ని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..11 శతాబ్దం నాటి దేవాలయం నంది కొండలో ఉండటం గొప్ప విషయం. ఈ ఆలయాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.

మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరిక మేరకు 25 లక్షల రూపాయలు తక్షణం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రెండు రోజుల్లో జీవో కాపీ అందిస్తామన్నారు. ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌తో కూడా సమావేశమై ఇంకా ఎలా అభివృద్ధి చేయాలో ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.

# గణేశ్ నిమజ్జనంలో విషాదం.. ఒకరి మృతి

అమరావతి, సెప్టెంబర్ 1: అనంతపురం పట్టణంలోని సాయినగర్ లో గణేశ్ నిమజ్జనంలో విషాదం చోటుచేసుకుంది. గణేశ్ ఉత్సవాల అనంతరం పూజాది కార్యక్రమాలను నిర్వహించి ఇవాళ నిమజ్జనం కోసం రాప్తాడు పండమేరు కాలువకు వెళ్లారు. నిమజ్జనం చేస్తుండగా నీటి ప్రవాహానికి నలుగురు నీటిలో పడిపోయారు. వారిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా శ్రీరాములు, జయశ్రీ అనే బాలిక ప్రవాహంలో కొట్టుకుపోయారు. శ్రీరాములు మృతి లభ్యంకాగా గల్లంతైన అమ్మాయి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# నంద్యాల జిల్లాలో సంచారం..

అమరావతి, సెప్టెంబర్ 1:నంద్యాల జిల్లాలోని గడివేముల మండలం ఒండుట్ల, గని గ్రామాల మధ్య చిరుత పులి సంచారం కలకలం రేగింది. తురికొనికుంట వద్ద పత్తి పొలంలో పులి తిరుగుతోంది. దీంతో అటవీశాఖ అధికారులు పరిసరాలను పరిశీలించారు. పులి అడుగుజాడలను గుర్తించారు. పది రోజులుగా గ్రామస్తులను చిరుత భయభ్రాంతుకు గురి చేస్తోంది. గ్రామస్తులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు. చిరుతను బంధించేందుకు తగిన ఏర్పాట్లు చేశారు.

# శ్రీ గణ నాథా మూలాధార

-(ప్రథమము నీవే సతతం స్మరణము నిన్నే)



**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం।**
**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥**

పరమార్థం / నిగూడార్థం
ఓ అనంతుడా!

భూత, భవిష్యత్, వర్తమాన కాలాలతో లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్టుగా భ్రమింపజేసే ఈ విఘ్నము నుంచి స్వచ్ఛతతో, పరిపూర్ణమైనటువంటి ప్రేమతో సర్వత్ర వ్యాపించి ఉన్న, ఈ వ్యక్తావ్యక్త సృష్టిని ధరిస్తున్నటువంటి అనంతమైనటువంటి ఆ నిశ్చల ప్రశాంతత సమీపమునకు మళ్ళించు / ఎరుక కలిగించు.

**వినాయకచవితి పండుగ ప్రస్తావన :**

భారతదేశంలో హిందువులు పండుగలకు ఎంతో ప్రాముఖ్యతనిస్తారు. ప్రతిదినం ఎవ్వరి పనులలో వారు తీరికలేకుండా ఉన్నప్పటికీ పండుగలంటే మాత్రం కుటుంబంలోని ప్రతిఒక్కరూ అత్యంత శ్రద్ధతో, ఆధ్యాత్మిక చింతనతో కుటుంబం యావత్తు ఆనందంగా గడుపుతారు. భగవంతుని మనసార కొలిచి, ఆ పూజలో భగవంతుని పలువిధాలుగా స్తుతించి శరణు వేడుతారు. అందులోనూ వినాయక చవితి వస్తుందంటే ఆ కోలాహలమే వేరు. విఘ్నేశ్వరుడిని ప్రతిష్టించిన దగ్గరి నుంచి నిమజ్జనం వరకు ప్రతిరోజు రకరకాల పూజలు, సేవలతో ఇండ్లలోనూ, వీధులన్నింటిలో హడావిడి మొదలవుతుంది. పురాణాల ప్రకారం విఘ్నేశ్వరుడికే తొలి పూజ అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఎందుకంటే, విఘ్నాలను తొలగించే విఘ్నాధిపతి. ప్రతి ఏడాది వినాయక చవితి భాద్రపద శుక్లపక్ష చవితి నాడు జరుపుకోవాలి. ఈ రోజు విఘ్నేశ్వరుడిని పూజించడం వల్ల విఘ్నములు తొలుగుతాయని, చేపట్టిన కార్యంలో విజయం సాధిస్తారని భక్తులు విశ్వసిస్తారు. తెలుగురాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోనూ, ముఖ్యంగా జంటనగరాలైనా హైదరాబాద్, సికింద్రాబాదు ప్రాంతాలలో అత్యంత ప్రాముఖ్యతనిచ్చే పండుగగా 'గణేష్ చతుర్థి' మరింత ఉత్సాహంగా పిల్లాపాపలతో అందరూ గణేశుని ఉత్సవంలో పాల్గొంటారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠించే వినాయకుని చూసేందుకు భక్తులు పలుప్రాంతాలనుండి తరలివస్తారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రప్రభుత్వం పలు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ఏడాది ఖైరతాబాద్‌లో శ్రీ పంచముఖి లక్ష్మీ గణపతి 50 అడుగుల ఎత్తుతో గణేషుడికి కుడివైపున శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి, ఎడమ వైపున శ్రీ త్రిశక్తి మహాగాయత్రీ దేవి భక్తులకు దర్శనివ్వనున్నారు. సుప్రీంకోర్టు గైడ్‌లెన్స్, తెలంగాణ ప్రభుత్వ సూచనలతో 60 ఏళ్లలో మొదటి సారి ఖైరతాబాద్ వినాయకుడిని మట్టితో తయారు చేశారు. గణేష్ నిమజ్జనం హుస్సేన్ సాగర్‌లోనే జరగనుంది.

## విఘ్నాధిపతి వైశిష్ట్యం :

వినాయకుడిని విఘ్నాధిపతి అనీ, గణాధిపతి అనీ మనం స్తుతిస్తాం. అలాగే గణపతిని పూజించకుండా ఏ శుభకార్యం తలపెట్టం. మంగళకార్యాలలో విఘ్నాలు చోటు చేసుకోకుండా విఘ్నేశ్వరుడిని ఆరాధిస్తాం. ప్రతి పూజా కార్యక్రమాలలో శుక్లాంభరధరం... అంటూ పూజ ప్రారంభిస్తారు. అలాగే ఓం గణానాం త్వా... అంటూ గణపతి మంత్రాన్ని పఠిస్తాం. అయితే ఈ మంత్రార్థాన్ని తెలుసుకుంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది. వినాయకుడి వైశిష్ట్యంలో సాహితీవేత్తలకు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే కవులలో కూడా ఆయనే మేటి కవి. మేధావులలో సాటిలేని మేధావి. వేదాలకు నాయకుడు అయిన తర్వాత ఇక మేధాతనానికి కానీ, రచనా పటిమకుగానీ లోటు ఏం ఉంటుంది? అందుకేగా వ్యాస భగవానుడు మహాభారతాన్ని రాయటానికి వినాయకుడిని ఎంచుకుంది. అంతటి మహారచనను ఆపకుండా రాయగల శక్తి ఎవరికి ఉంది? అన్న ప్రశ్న తలెత్తినప్పుడు వినాయకుడు తప్ప ఎవరూ కనిపించలేదు. అందుకే ఘంటం ఆపకుండా రాయగల మహాశక్తిశాలి వినాయకుడిని మహాభారత రచనకు ఎంచుకున్నాడు వ్యాసుడు. అందుకే కవులకు, రచయితలకు, మేధావులకు ప్రాతః స్మరణీయుడు వినాయకుడు. ఓం గణానాం త్వా... అనే గణపతి మంత్రానికి అర్థం ఏమిటంటే, దేవగణాలకు అధిపతివి కనుక గణపతిగా పేరు. గాంచిన ఓం గణాధిపా నిన్ను స్తుతించి ఆహ్వానం పలుకుతున్నాము. కవీం కవినాం... కవులలో మేటి కవివి (కవి అంటే మేధావి అనే అర్థం కూడా ఉంది. అందుకే మేధావులలో సాటిలేని ఖ్యాతి గాంచినవాడవు అనే అర్థం కూడా వస్తుంది.) ఉపమ శ్రవః తమం అంటే సాటిలేని ఖ్యాతిగలవాడవు. జ్యేష్ఠ రాజం... శ్రేష్ఠులలో శ్రేష్ఠతముడవు. వేదాలకు నాయకుడవైన నీవు మా మొరలను ఆలకించి మమ్ము రక్షింప సత్వరం విచ్చేసి కటాక్షించు స్వామి. ఓ మహాగణపతి! నీకిదే మా నమస్సులు.

## వినాయకచవితి ముహూర్తం & పూజా విధానం :

గణేశ చతుర్థిని భాద్రపద శుక్లపక్ష చవితి నాడు జరుపుకుంటారు. ఈ ఏడాది ఆగస్టు 31 బుధవారం నాడు చవితి తిథి రోజు 05.00 గంటల నుంచి గం.07.40 ని॥లకు గాని గం.09.24 ని॥లకు నుండి గం.11.33 ని॥ల లోగా గాని మధ్య జరుపుకోవాలి. వినాయక చవితి రోజు వేకువనే లేచి ఇంటిని శుభ్రం చేసుకొని మామిడి ఆకుల తోరణాలతో వాకిట గుమ్మం అలంకరించుకోవాలి. కుటుంబ సభ్యులంతా తలంటుకొని స్నానం చేయాలి. పసుపు, కుంకుమ, గంధం, అగరువత్తులు, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పూలు, పూలదండలు, అరటిపండ్లు, కొబ్బరి కాయలు, బెల్లం లేదా పంచదార, పంచామృతాలు, తోరము, దీపారాధన కుందులు, నెయ్యి లేక నూనె, దీపారాధన వత్తులు వినాయకుడి ప్రతిమ, 21 రకాల ఆకులు, ఉండ్రాళ్ళు, పాయసం, భక్ష్యాలు. దేవుని గది వుంటే అందులో లేదా పరిశుభ్రమైన ప్రదేశంలో ఒక పీటవేసి, దానిపై మనం తెచ్చుకున్న వినాయకుని విగ్రహాన్ని వుంచాలి. తెచ్చిన పూజా సామగ్రిని కూడా అందుబాటులో వుంచుకోవాలి. వినాయకుడికి ఉండ్రాళ్ళు చాలా ఇష్టం. మిగిలిన భక్ష్యాలున్నా లేకున్నా వీటిని తప్పని సరిగా తయారు చేసుకోవాలి. వినాయకుడి విగ్రహం ఎదుట పీటపై బియ్యం పోసి దానిపై రాగి లేదా వెండి లేదా మట్టి పాత్రను వుంచాలి. దానికి పసుపు రాసి బొట్టు పెట్టాలి. దానిలో కొన్ని అక్షతలు, పూలు వేసి దానిపై మామిడి ఆకులు వుంచి ఆపై కొబ్బరికాయతో కలశం ఏర్పాటు చేసుకోవాలి. ఆ తరువాత పసుపు ముద్దతో చిట్టి పసుపు గణపతిని తయారు చేసుకోవాలి. పూజకు ముందు ఒక గ్లాసులో చెంబ లేదా ఉద్ధరిణి వుంచుకొని పక్కన మరో చిన్న ప్లేటు పెట్టుకోవాలి. పూజ చేస్తున్నప్పుడు చేతికి పసుపు, కుంకుమలు అవుతాయి కాబట్టి చేతికిందండి ఒక శుభ్రమైన గుడ్డను వుంచుకుంటే బాగుంటుంది. వినాయకుని పూజలో పత్రికి ఎంతో ప్రాధాన్యత వుంది. పూజలో ఉపయోగించే 21 రకాల ఆకులు (ఏక వింశతి పత్రాలు) ఔషధ గుణాలు కలిగినవి. ఈ ఆకులతో గణపతిని పూజించడంవల్ల వాటినుంచి వచ్చే ఔషధ యుక్తమైన వాసనలు అనారోగ్యాల బారిన పడకుండా నివారిస్తాయి. పూజ చేసిన రోజు నుంచి నిమజ్జనం చేసేవరకు తొమ్మిది రోజులూ ఆ పత్రి మన పూజామందిరాల్లో వుంటుంది. కనుక అన్ని రోజులూ ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుంది. ఇక వినాయకుని విగ్రహంతోపాటు పూజించిన పత్రిని కూడా నీళ్లలో వేసినందువల్ల నదులు, చెరువుల్లోని నీళ్లు పరిశుభ్రపడుతుంది. కాలుష్యనివారణకు, ఆరోగ్య పరిరక్షణకు దోహదపడేందుగ్గానూ 21 ఔషధగుణాలున్న పత్రాలను వినాయక పూజలో ఉపయోగిస్తున్నాం. వాటిని నదుల్లో నిమజ్జనం చేస్తున్నాం.

## చిన్నారులకు ప్రత్యేక పండుగ :

వినాయకుని పూజా విధానం చిన్నారులను అమితంగా ఆకర్షిస్తుంది. వారికి పూజా విధానం, మన ఆచార సంప్రదాయాలు నేర్పేందుకు ఇది చక్కని అవకాశం. వివిధ రకాల ఆకులతో దేవుడ్ని పూజించడం ద్వారా వారికి ప్రకృతి ప్రాధాన్యతను వివరించే వీలుంది. చిన్నారులకు వీలుంటే రోజూ వేసుకునే దుస్తులకు భిన్నమైన బట్టలు వేస్తే వారికి వినాయకచవితి పట్ల మరింత ఆసక్తి పెరుగుతుంది. ఒకటి, మూడు ఐదు లేక తొమ్మిది ముడులతో తోరాన్ని తయారు చేసి, పూజలో వుంచి దానిని పిల్లలు, పెద్దలు అందరూ ధరించవచ్చు. విద్యార్థులు పూజకు ముందుగా చదువుతున్న క్లాసు పుస్తకాలను చదువుల దేముడు వినాయకుని ముందు ఉంచడం ఆనవాయితీ.

## విఘ్నేశ్వరుని ఆధిపత్యం :

వినాయకుడిని చవితి తిథినాడు భక్తి శ్రద్ధలతో కొలిస్తే వారి ఇంట కష్టాలనేవే రావని విశేషంగా నమ్ముతారు. ఎందుకంటే విఘ్నేశ్వరుడికి ఆ సర్వేశ్వరుడు విఘ్నాధిపత్యం ఇచ్చారు. విఘ్నాధిపత్యం ఎవరికి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్న శివపార్వతులు.. తమ కుమారులిద్దరైన గణేశుడు, కార్తికేయులను పిలిచి ఓ పరీక్ష నిర్వహిస్తారు. ముల్లోకాల్లో ఉన్న పుణ్య నదుల్లో స్నానమాచరించి ఎవరైతే ముందు కైలాసానికి వస్తారో వారే విజేత అనేది పరీక్ష. ఈ విషయాన్ని కుమారస్వామి తన వాహనం నెమలిని ఎక్కి తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడు. తన ఆకారాన్ని తలచుకుని బాధపడుతున్న గణేశుడు పరీక్షలోని అసలు సారాంశాన్ని పట్టి తల్లిదండ్రుల వద్దే ఉండి వారికి ముమ్మారు ప్రదక్షిణలు చేస్తాడు. కుమారస్వామి ఎక్కడికి వెళ్లినా అప్పటికే గణేశుడు చేరుకుని ఉండటాన్ని గమనిస్తాడు. ఆ విధంగా పరీక్షలో నెగ్గి విఘ్నాధిపత్యాన్ని పొందుతాడు గణేశుడు. ఈ విధంగా విఘ్నేశ్వరుని ఆధిపత్యం గురించి పురాణాల్లో అనేక కథలు ప్రాచుర్యంలో భాద్రపద శుద్ధ చవితి రోజున విఘ్నేశ్వరుడు పుట్టిన రోజని కొందరు, గణాధిపత్యం పొందిన రోజని ఇంకొందరు భావిస్తారు. మహేశ్వరాది దేవతా గణాలకు గణపతి ప్రభువు. అంటే సకలదేవతలకు ఆయనే ప్రభువన్న మాట. బ్రహ్మ తొలుత సృష్టి కార్యాన్ని ప్రారంభించే ముందు గణపతిని పూజించినట్టు రుగ్వేదం చెబుతోంది. బ్రహ్మవైవర్తన పురాణంలో 'గణ' శబ్దానికి విజ్ఞానమని, 'ణ' అంటే తేజస్సు అని పేర్కొన్నారు. ఇక పంచమ వేదంగా చెప్పుకునే మహాభారతాన్ని రచించిన వేదవ్యాసుడు తన లేఖకుడిగా గణపతిని నియమించాడు. గణనాథుడు జయకావ్యాన్ని అద్భుతంగా రాయడంతో దానిని తమ దగ్గరే ఉంచుకోవాలని దేవతలు తస్కరించారంటారు.

## విఘ్నేశ్వరునికి నైవేద్యం - తయారు చేసేవిధానం :

బొజ్జగణపయ్యకు నైవేద్యంగా వారివారి సంప్రదాయాలను అనుసరించి నైవేద్యం సమర్పిస్తారు. అందులో ఉండ్రాళ్ళు నైవేద్యం తప్పనిసరిగా సమర్పించాలంటారు. ఉండ్రాళ్ళు బియ్యపు రవ్వతో తయారు చేస్తారు. ముందుగా శనగపప్పుని నాలుగు గంటల ముందు నానబెట్టుకోవాలి. తర్వాత ఒక దళసరి గిన్నె తీసుకుని అందులో ఒక కప్పు రవ్వకు రెండు కప్పుల నీరు పోసుకుని.. తగినంత ఉప్పు వేసుకుని నానబెట్టుకున్న శనగపప్పు వేసుకుని నీటిని మరగబెట్టుకోవాలి. తర్వాత బియ్యం రవ్వ వేసి.. కలపాలి. అనంతరం ఈ మిశ్రమాన్ని సన్నని మంటమీద ఉడికించి. దింపే ముందు కొంచెం నెయ్యి వేసుకోవాలి. తర్వాత మిశ్రమాన్ని ఉండలు లేకున్నా చేసుకుని.. గుండ్రంగా ఉండ్రాళ్ళుగా చుట్టుకోవాలి. వీటిని ఇడ్లి పాత్రలో పెట్టి ఒక 15నిముషాలు ఆవిరిమీద ఉడికించాలి. అంతే ఉండ్రాళ్ళు రెడీ. కొన్ని ప్రాంతాల్లో ఉండరాళ్ళను బియ్యం పిండితో కూడా చేస్తారు. ఇదేగాక చలిమిడి, వడపప్పు, పానకం, బెల్లంతో కుడుములు, పాలతాళికలు, జిల్లేడుకాయలు, అలాగే పులిహోర, గుగ్గిళ్లు, స్వీట్లు, రకరకాల పిండి వంటలు చేసి దేవుడికి నైవేద్యంగా పెడతారు. తెలంగాణలో ప్రత్యేకంగా ఆరోజు పెసరపప్పుతో తుమ్మికూర, చింతకాయ వేసి పప్పు చేస్తారు. తుమ్మికూరంటే వినాయకుడికి బాగా ఇష్టమని నమ్ముతారు. వీటితోపాటు వాళ్లవాళ్ల ఆచారాలను ఇష్టాలను బట్టి బొజ్జగణపతికి సమర్పించి భక్తులు సంతృప్తి చెందుతారు.

## విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు- శోభాయాత్రలు :

మట్టి వినాయకుడిన్ని పూజగదిలో ప్రతిష్టించిన తదుపరి ప్రత్యేక పూజలు చేయడంతో వినాయక చవితి రోజు నుంచి విఘ్నేశ్వరుడికి నవరాత్రి పూజలు మొదలవుతాయి. వీధివీధిలో ప్రతిష్ఠించిన మహాగణపతికి రోజుకొక్క తీరుగా భక్తిగీతాలు ఆలపిస్తూ, భజనలతో ఆ తొమ్మిది రోజులు భక్తిభావంతో మునిగితేలుతారు. ఈ పూజలు 3 రోజులు, 5 రోజులు, 9 రోజులు ఇలా ఎవరి తాహతు బట్టి వారు నిర్వహిస్తారు. అనంత చతుర్దశి నాడు గణేశుని సాగనంపుతూ ఉత్సవాన్ని జరుపుతారు. వచ్చే ఏడాది రావయ్య బొజ్జ గణపయ్య, గణపతి పప్పా మోరియా అంటూ భక్తులు నినదిస్తారు. గతంలో హైదరాబాద్‌కే పరిమితమైన గణేశ ఉత్సవాలు ప్రస్తుతం రాష్ట్రమంతటా వ్యాపించాయి. యువత సంఘటితమై వీధివీధినా గణేశుని విగ్రహాలు ఏర్పాటు చేసి, నిత్యం పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తొమ్మిది రోజుల పాటు రంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నది. నిలువెత్తు దేవుని విగ్రహం ఏర్పాటు చేసి శెభాష్ అనిపించుకుంటున్నారే కానీ కొన్ని చోట్ల ఆ గణపతికి నిత్యపూజాదికాలు జరగటం లేదు. దేవుడి విగ్రహం అనేది ఏర్పాటు చేశాక నిత్యం విధిగా పూజ నిర్వహించాలి. కొండంత దేవుడికి కొండంత పత్రి సమర్పించలేకపోయినా ఫలమో, పత్రమో ఏదోఒకటి స్వామికి నివేదించాలి. గణేశుని ఉత్సవాలు నిర్వహించే వారు ఈ కింది పద్ధతిని పాటిస్తే భక్తి, ముక్తి రెండూ లభిస్తాయి. జల, పర్యావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత వరకు మట్టి వినాయకుని విగ్రహాలనే ప్రతిష్టించాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన బొమ్మలు, అతిగా రంగులు వాడిన బొమ్మలను వాడక పోవడం పర్యావరణ రీత్యా మంచిది. చవితి రోజు శాస్త్రోక్తంగా ప్రారంభించిన పూజను ఆరోజు నుంచి నిమజ్జనం జరిపే వరకు నిత్యం ఉదయం, సాయంత్రం యథాశక్తి పూజలు నిర్వహించాలి. రోజూ ఒక పూట అయినా ప్రసాదం తయారు చేసి దానిని అందరికీ పంచితే బాగుంటుంది. గణేశ ఉత్సవ స్థలాలు భక్తి కేంద్రాలుగా వుండాలి. రచ్చబండగా మారకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, కరోనా నివారణ చర్యలు పాటిస్తూ, గణేష్ ఉత్సవాన్ని, నిమజ్జన ఊరేగింపును ఆహ్లాదకరంగా సంయమనంతో జరుపుకోవడం ద్వారా అది అందరికీ శ్రేయస్కరంగా భాసిల్లుతుంది.

**ముగింపు :**

ఈ చవితి రోజున చంద్రుడిని చూడడం దోషం, చవితి చంద్రుడు ఈ రోజు నుండే ఆకాశంలో విహరిస్తాడు. ఎవరైనా చంద్రుడిని పొరపాటున చూస్తే ఈ మంత్రం జపము చేయడం చాలా మంచిది.

**సింహః ప్రసేన మవదీత్,**
**సింహో జాంబవంతాహతః,**
**సుకుమారక మారోధి,**
**స్తవహ్యేశ స్యమంతకః,**
**సర్వేజనాః సుఖినోభవంతు!**



-శారద శృంగేరి
9490 26 1119

# అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్లో ఘనంగా పౌష్టికహార వారోత్సవ వేడుకలు



కరీంనగర్ , ఆగష్టు 30: (నేటినిజం ప్రతినిధి): స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ – టెక్నో స్కూల్లో జాతీయ పౌష్టిక ఆహార దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పౌష్టి ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు రోజువారిగా కనీస మొతాదులో ఆహారాన్ని తీసుకోవడం చాలా మంచిదని మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చునని వారు తెలిపారు . పలు అగ్ర దేశాల్లో చాలా మంది ఆహార నియమనియమాలు చాలా కఠినంగా పాటిస్తారని కాని మన భారతదేశంలో నేటికి చాలా మందికి అవగాహన లేదని కావున ప్రతి ఒక్కరు పౌష్టి ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మరియు ధృడంగా ఉండాలని సూచించారు . ఒకవేల డబ్బులు లేని పక్షంలో కనీసం సూర్య రశ్మిని గ్రహించాలని తగినంత విశ్రాంతి తీసుకొని వారు కలలో అనుకున్న పనులన్ని పూర్తి కావాలనే సంకల్పంతో ముందుకు సాగాలని చెప్పారు . నేటికి చాలా ప్రాంతాలలో చాలా మందికి డబ్బులు లేకపోవడం వలన వారి పిల్లలను పై చదువులకు పంపివడం భారం అవుతందని భావించి వాటిని మిస్మరించడం సోచనీయమని చెప్పారు . ఐక్యరాజ్య సమితి వారు కూడా పౌష్టిక ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుటుందని మరియు ఎటువంటి ఇబ్బంది లేకుండా చిన్న పిల్లలందరికి పౌష్టిక ఆహారం అందించడానికై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని మరియు వారందరికి తగిన పారితోషకాలు ప్రకటించారని వారు గుర్తుచేశారు . పౌష్టిక ఆహారమే చాలా మంచి ఆహారము , పౌష్టిక ఆహారం తిందాం రోగన భారిన పడకుండ జాగ్రత్త పడుదాం . పౌష్టిక ఆహారం పలు విజయాలకు మూలమని నినాధానాలు చేసి వేడుకలను మరింత రెట్టింపు చేశారు . వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటకాలు ఆశ్చరం అనిపించింది . వారం పాటు జరిగే జాతీయ పౌష్టిక ఆహార దినోత్సవాలలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా చాలా మంచి ఆహారం తీసుకొని ముందుకు సాగాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు .

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం చెక్కపెల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పెరుక దేవయ్యఅలాగే ఎదురుగట్ల గ్రామంలో మరణించిన బండారి నర్సయ్య కుటుంబ సభ్యులను గురువారం టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోవడం బాధాకరమని , ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు వారి కుటుంబాలను ఓదార్చారు . ఆయన వెంట ఎంపీటీసీ బాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సయ్య,ఎర్రంమల్లారెడ్డి,రవి,బొంగరపు రాం రెడ్డి,అడ్డిక శ్రీనివాస్, గోస్కుల వేణు, లాల మహేష్,వెలమ శ్రీకాంత్ రెడ్డి,ఒ బండారి శ్రీనివాస్ పొన్నం స్వామి తదితరులు ఉన్నారు .

# గణనాథుణ్ని దర్శించుకొని పూజలు నిర్వహించిన ఏనుగు మనోహర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో "బీసి యువజన సంఘం" ఆధ్వర్యంలో ఉన్న నవరాత్రుల సందర్భంగా బొజ్జగణపతి కొలువుదీరనున్నాడు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి గణపతికి ప్రత్యేక పూజలు చేశారు .దేవుడికి కొబ్బరికాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .అనంతరం బీసీ యువజన సంఘం నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కి శాలువాతో ఘనంగా సన్మానించారు. మనోహర్ రెడ్డి వెంట సర్పంచ్ రాజేష్, ముత్త మహేష్, భాస్కర్ రావు, గర్రెపెల్లి వెంకటి గౌడ్, పూసాల సంతోష్, రుద్రవేణి సుజిత్, మంద అనిల్, సాయి కుమార్,అజయ్, రఘువర్మ,గణేష్, అఖిల్,ప్రేంచెందు,రాజు,రాజశేఖర్,శ్రీను, విజయ్, వినయ్,రసూరి మహేష్, అఖిల్,నాగరాజు, అరుణ్ కుమార్, గణేష్, మధుతేజ, కనకరాజు, వేణు, వెంకటిసాయి, రాజు, శశాంక,నవీన్, అజయ్, వెంకటేష్, రితిక్ మరియు సృజన్ నిశాంత్, పవన్, సాయి కుమార్, తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుచేయాలి

## -విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
## -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 1: (నేటినిజం ప్రతినిధి): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ )రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని చేపట్టినటువంటి అధ్యయన యాత్ర నాలుగో రోజు వేములవాడ పట్టణ కేంద్రంలో ప్రారంభమైందని ఈ సందర్భంగా వేములవాడలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల పాఠశాలలు హాస్టల్స్ వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగిందిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ వేములవాడలో నెలకొన్న విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వెంటనే మధ్యాహ్న భోజనం అందించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పాఠ్యపుస్తకాలను, యూనిఫాం విద్యార్థులకు అందించాలని మధ్యాహ్న భోజనం నిధులు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ,అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు,కేజీబీవి, సంక్షేమ హాస్టళ్లకు పక్క భవనాలు నిర్మించాలని అన్నారు యాత్ర జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎస్ఎఫ్ఐ ముందుకు వెళుతుందని సమస్యలు పరిష్కరించని ఎడల భవిష్యత్తులో పరిష్కారం అయ్యేంతవరకు ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన ఉండి పోరాడుతుందని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ నేహా, ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్,జాలపల్లి మనోజ్ కుమార్, సహాయ కార్యదర్శి సొల్లు సాయి, నాయకులు నాగరాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మహీంద్రా యూనివర్శిటీ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2022

హైదరాబాద్, సెప్టెంబర్ 1: మహీంద్రా యూనివర్సిటీకి చెందిన టీమ్ మాస్టర్ చీఫ్‌లు మరియు టీమ్‌బి404 స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2022లో ఎంట్రీలు, ఎఆర్, విఆర్ అప్లికేషన్ టర్బన్ కల్చర్ మెషిన్ లెర్నింగ్ మోడల్‌కు వరుసగా అవార్డులను గెలుచుకున్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2022 భారతదేశం అంతటా 50000 కంటే ఎక్కువ జట్లను కలిగి ఉంది. 500 మంది విజేతలను ప్రకటించింది. వరుసగా మూడోసారి మహీంద్రా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మకమైన సాంకేతికత ఆవిష్కరణల ఈవెంట్‌లో విజేతలుగా గుర్తింపు పొందారు.

ఈ విజయంపై మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ "భారతదేశం యొక్క భావి పౌరులను ప్రోత్సహించడంలో మహీంద్రా విశ్వవిద్యాలయం కట్టుబది ఉంది. . విద్యార్థులు గత 3సంవత్సరాలుగా అందుకుంటున్న విజయం నిజంగా మా అధ్యాపకులు చేసిన కృషికి నిదర్శనం అని ఆయన అన్నారు. మన సమాజంలో ఉన్న లోపాలను గుర్తించడంలో వినూత్నమైన పరిష్కారాలను రూపొందించడంలో విద్యార్థులకు సహాయపడే దిశగా ఇలాంటి కార్యక్రమాలు కీలకం. అని అన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.